/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
గురువారం
28-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 265
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, గురువారం, తిథి : చతుర్దశి సా.06.49 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, ఉ:04.29 వరకు, వర్జ్యం: ఉ.10.24-11.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.07-10.55 వరకు, రాహుకాలం: మ.01.36-03.05 వరకు



## ట్రంప్ మోసగాడే

తేల్చేసిన న్యూయార్క్ జడ్జి

**వాషింగ్టన్, సెప్టెంబర్ 27 :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, అతని కుమారులు దాదాపు పదేళ్లపాటు తప్పుడు ఆర్థిక నివేదికలను సమర్పించారని న్యూయార్క్ న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ మోసానికి పాల్పడ్డారంటూ ఆయన తేల్చిచెప్పారు. ట్రంప్ తన కంపెనీ ఆస్తుల విలువను అధికంగా అంచనా వేయడం ద్వారా పలు ..మిగతా 2లో



## ఓట్లు వేయండని అభ్యర్థించాలా

చర్చకు దారి తీసిన విజయ్‌వర్గియా వ్యాఖ్యలు

**భోపాల్, సెప్టెంబర్ 27 :** త్వరలో మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ కైలాశ్ విజయ్వర్గియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లో ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల జాబితాను బీజేపీ సోమవారం ..మిగతా 2లో



## దేశవ్యాప్తంగా డెంగీ కలవరం..

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

డెంగీ నిర్మూలన, నియంత్రణతోపాటు నిర్వహణ చర్యలు పటిష్ఠం చేయాలి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 :** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇటీవల డెంగీ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాల కేసులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో రంగంలోకి దిగిన ..మిగతా 2లో



## జమిలి నివేదికపై కసరత్తు జరుగుతోంది..

జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపకల్పనకు ఇంకా తుది రూపు ఇవ్వలేదు

లా కమిషన్ ఛైర్మన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 :** దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహించే అంశంపై లా కమిషన్ ఛైర్మన్ జస్టిజ్ రితురాజ్ అవస్తీ కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తు జరుగుతోందన్నారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపకల్పనకు ఇంకా తుది రూపు ..మిగతా 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం



# ఆడబిడ్డలపై దురాగతాలు

ఆ ఘటన నన్ను కలచివేసింది: పవన్ కళ్యాణ్ ఆవేదన!!

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

అత్యాచారాలు, హత్యలపై అధికారపక్షం మౌనం

ప్రభుత్వానికి స్పందించాల్సిన బాధ్యత లేదా?

చిత్తూరు, విజయనగరం ఘటనలపై మహిళా కమిషన్ నిర్లక్ష్యం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జనసేనాని పవన్ కళ్యాణ్

రాష్ట్రంలో వరుస దురాగతాలు.. ఆమెపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం

**అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):**

ఆడబిడ్డలపై సాగుతున్న దురాగతాలపై స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైతే ప్రభుత్వం స్పందించకపోవటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాష్టంలో ఆడబిడ్డల అదృశ్యంపై మాట్లాడితే హాహాకారాలు చేసిన మహిళా కమిషన్ ఇప్పుడు ఏం చేస్తోందో చెప్పాలన్నారు. భారీగా నమోదవుతున్న అత్యాచారాలు, హత్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. హత్యకు గురైన బాలిక తల్లితండ్రుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేసు తీవ్రతను తగ్గించేందుకు అనుమానాస్పద మృతి అంటూ పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. విజయనగరం జిల్లా లోతుగెడ్డలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం ఘటన కూడా కలచి వేసిందన్నారు. మైనర్లే ఈ ఘాతుకానికి పాల్పడ్డారంటే.. రాష్ట్రంలో శాంతి భద్రతల స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించకుండా పోలీసుల చేతులను కూడా పాలకపక్షం కట్టేస్తోందని విమర్శించారు. దిశ చట్టాలు చేశాం, దిశ పోలీస్ స్టేషన్లు పెట్టాం అనే ప్రకటనలు మహిళలకు ఏమాత్రం రక్షణ ఇవ్వడం లేదని పవన్ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో తాజా పరిస్థితులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి మహిళల రక్షణపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఏపీలో నమోదవుతున్న అత్యాచారాలు, హత్యలపై అధికారపక్షం ఎందుకు మౌనం వహిస్తుంది? ఎందుకు మాట్లాడటం లేదు? చెప్పాలని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఈ దురాగతాలపై స్పందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ ఏపీలో విద్యార్థులు, బాలికల అనుమానాస్పద మృతి అత్యాచార ఘటనలపై జగన్ సర్కార్‌ను టార్గెట్ చేశారు. చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థిని హత్యకు గురైన ఘటనపై మాట్లాడిన పవన్ కళ్యాణ్ విద్యార్థిని హత్యకు గురైతే సీఎం జగన్ మోహన్ రెడ్డి, హోమ్ మంత్రి ..మిగతా 2లో

## నాకు సొంతిల్లు లేదు.. కానీ..



ప్రభుత్వం లక్షల మంది ఆడబిడ్డలకు ఇళ్లు కట్టించడం సంతోషం

ప్రజలతో మమేకమవడం వల్లే పేదల సమస్యలు నాకు తెలుసు

వారి సమస్యలు తీర్చేందుకే నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తా

ప్రధాని మోడీ

**అహ్మదాబాద్, సెప్టెంబర్ 27 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సొంతరాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. ఛోటాఉదయ్‌పూర్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. తన పేరు మీద సొంత ఇల్లు కూడా లేదని, అయితే తన ప్రభుత్వం లక్షల మంది ఆడబిడ్డలకు ఇళ్లు కట్టించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలతో మమేకమవడం వల్ల పేదలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో నాకు తెలుసు. వారి సమస్యలు తీర్చేందుకే నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తా. మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించి పేద ప్రజలకు పంచినందుకు చాలా సంతృప్తిగా ఉంది. ఇందులో చాలా ఇళ్లు మహిళల పేరు మీదే ఉన్నాయి. నా పేరు మీద సొంతిల్లు కూడా లేదు. కానీ, నా ప్రభుత్వంలో లక్షల మంది ఆడబిడ్డలు సొంతింటి యజమానులవడం చాలా ఆనందాన్నిచ్చింది అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో జరిగిన సమావేశం గురించి ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఇటీవల గాంధీనగర్లోని విద్యా సమీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఇలాంటివి దేశమంతా ప్రారంభించాలని ఆయన కోరారు. ఆ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు వరల్ బ్యాంక్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు అని మోదీ తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మంగళవారం గుజరాత్ వచ్చారు. బుధవారం అహ్మదాబాద్లో జరిగిన వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 20వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. దీంతో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## రాష్ట్రాన్ని దోచుకుని కోట్లు పోగేశారు



వాటన్నటికీ లెక్కలు చూపారా

రాష్ట్రం కోసం ఏనాడైనా రాష్ట్రపతిని కలిశారా

ఎన్టీఆర్ కుటుంబ పరువు తీసి నాటకాలా

అందుకే మోదీ, అమిత్ షా అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు

చంద్రబాబు, లోకేశ్‌లపై మండిపడ్డ మంత్రి రోజా

**విజయవాడ, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రయోజనాల కోసం లోకేష్ ఏనాడూ రాష్ట్రపతిని కలిసిన దాఖలాలు లేవని.. తప్పు చేసిన తన తండ్రిని కాపాడుకోవడానికి మాత్రం కలిశారని మంతరి రోజా ఎద్దేవా చేశారు. లోకేష్ ఢిల్లీలో మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడానికి తెగ తిరుగుతున్నాడని.. కానీ, అడ్డంగా దొరికిన నారా చంద్రబాబును కాపాడేందుకు ఎవరూ సిద్ధంగా లేరని మంత్రి రోజా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా కనీసం లోకేష్‌కు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల సొమ్ము దోచుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవద్దా అంటూ పర్యాటక శాఖ మంత్రి మండిపడ్డారు. ఈ మేరకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తో పాటు భువనేశ్వరి, బ్రహ్మణిలపై పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. విజయవాడలోని తుమ్మలపల్లిలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ఆర్కే రోజా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రోజా.. చంద్రబాబు, లోకేష్ సహా భువనేశ్వరి, బ్రహ్మణిలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ రాష్ట్రపతిని కలిసిన అంశంపైనా మంత్రి విమర్శలు గుప్పించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ సహా అమరావతి, ఫైబర్ నెట్ వంటి అనేక కుంభకోణాలు చేశారని మంత్రి రోజా ఆరోపించారు. రోడ్డు వేయకముందే ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ ..మిగతా 2లో




## మరో వారం జైల్లోనే..

చంద్రబాబుకు బెయిల్ పైనా దక్కని ఊరట !

మరికొన్ని రోజులు జైలుకే చంద్రబాబు పరిమితం

కోర్టుల్లో వరుసగా విచారణలు వాయిదా

సుప్రీంలో క్వాష్ పటిషన్‌పై 3కు వాయిదా

ఎసిబి కోర్టులో విచారణ 4కు వాయిదా

**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** చంద్రబాబు నాయుడుకు మరికొన్ని రోజులు జైలు జీవితం తప్పేలా లేదు. కోర్టుల్లో వరుసగా కేసులు ..మిగతా 2లో



## ప్రభుత్వాలకు గుదిబండగా పెన్షన్లు

రానున్న కాలంలో అమలు చేయడం కష్టమే

అమెరికాలోనూ భారంగా మారిన పెన్షన్లు

జిపిఎస్ బిల్లును సభలో ప్రవేశపెట్టిన బుగ్గన

**అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** పెన్షన్లు రానురాను భారంగా మారుతున్నాయని, అన్ని రాష్ట్రాల్లోనూ ఈ విషయంలో ఆందోళన ఉందని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఓపిఎస్‌కు ప్రత్యమ్నాయంగా ప్రవేశ పెట్టిన జిపిఎస్ ఎంతో మేలైనదని అన్నారు. ఏపీ అసెంబ్లీలో టేబుల్ అజెండా ఐటెంగా గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ బిల్లును ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశ పెట్టారు. అసెంబ్లీలో జీపీఎస్ సిస్టమ్ బిల్లు 2023ను మంత్రి ప్రవేశపెట్టి మాట్లాడారు. 'సీపీఎస్‌ను సమీక్షించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. మంత్రులు, అధికారులు కమిటీ జీపీఎస్‌ను రూపొందించింది. ఉద్యోగులతో చర్చించి గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్‌ను ఓ హైబ్రీడ్ మోడల్‌గా కేబినెట్ ఆమోదించింది. ఉద్యోగులు ప్రభుత్వంలో ముఖ్యమైన భాగం. ప్రభుత్వాన్ని కాపాడుకోవటంలో ఉద్యోగులు కీలకంగా నిలవాలి. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్‌ను చట్టంగా ..మిగతా 2లో

## వారికి శిక్ష పడాల్సిందే..



లింగమనేని పొలం మధ్యలో నుంచి ఇన్నర్ రింగ్ రోడ్

ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్‌పై అసెంబ్లీలో చర్చ

హెరిటేజ్, నారాయణ కాలేజీల కోసమే ప్లాన్ మార్పు

లోకేష్ ఎక్కడా? అని ప్రశ్నించిన పేర్ని నాని

2

## ఇక తనయుడి వంతు




నారా లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్

**గుంటూరు, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ కుంభకోణం కేసులో బుధవారం మరో పరిణామం చోటు చేసుకుంది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ టీడీపీ జాతీయ ప్రధాన ..మిగతా 2లో

## దేశవ్యాప్తంగా డెంగీ కలవరం..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం.. అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సంసిద్ధతపై ఉన్నతాధికారులతో సమీక్ష జరిపిన కేంద్ర ఆరోగ్యశాఖ.. డెంగీ నివారణ, నిర్మూలన చర్యలు పటిష్ఠం చేయాలని అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు 95వేల డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం. 91 డెంగీ సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ, బిహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాల్లో డెంగీ కేసుల సంఖ్య భారీగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డెంగీ నిర్మూలన, నియంత్రణతోపాటు నిర్వహణ చర్యలు పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకు స్క్రీనింగ్ కిట్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందించిందని, ఫాగింగ్‌తోపాటు ఐఈసీ కార్యకలాపాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పేర్కొంది. వీటితోపాటు ఆరోగ్య కార్యకర్తలకూ శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. డెంగీ నిర్మూలన, నిర్వహణలో భాగంగా పర్యవేక్షణ, కేసుల నిర్వహణ, ల్యాబ్ పరీక్షలు, యాంటీజెన్ టెస్టు కిట్ల సేకరణ వంటి తదితర కార్యక్రమ అమలు ప్రణాళిక (పీఐపీ) కింద రాష్ట్రాల కు తగినన్ని నిధులు అందుబాటులో ఉంచినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

## జమిలి నివేదికపై కసరత్తు జరుగుతోంది..

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదని.. దీన్ని ఖరారు చేసేందుకు ఎలాంటి కాలవ్యవధి పెట్టుకోలేదన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. పోక్సో చట్టం, ఆన్‌లైన్ ఎఫ్‌ఐఆర్‌లపై నివేదికలను ఖరారు చేసి న్యాయ మంత్రిత్వశాఖకు పంపినట్లు చెప్పారు. జమిలి ఎన్నికల నివేదిక రూపకల్పనలో ఇంకా కొంత వరకు చేయాల్సి ఉందని గుర్తించామని.. ఇంకా నివేదిక ఖరారు చేసే పనిలో ఉన్నామన్నారు. 'జమిలి' ఎన్నికల అంశం లాకమిషన్ వద్ద ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు, దేశంలో పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు అన్ని స్థాయుల్లో ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. ఇప్పటికే పలుమార్లు ఈ అంశం తెరపైకి రాగా.. ఇటీవల జమిలి ఎన్నికలు నిర్వహించడంలో సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో మోడీ సర్కార్ ఓ కమిటీ నియమించింది. అయితే, ఇటీవల భేటీ అయిన ఈ కమిటీ 'జమిలి'పై రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది.

## ఓట్లు వేయండని అభ్యర్థించాలా

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇండోర్ 1 స్థానం నుంచి కైలాశ్ విజయ్వర్గియా పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. అయితే, దీనిపై కైలాశ్ స్పందించారు. నేను సీనియర్ నాయకుడిని. ప్రస్తుతం ఎన్నికల కోసం ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు వేయండి అభ్యర్థించలా? జాబితాలో నా పేరు ఉండడం చూసి ఆశ్చర్చపోయా. ఎందుకంటే నాకు పోటీ చేసే ఉద్దేశం లేదు. పార్టీ నా పేరు ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా. కానీ, పార్టీ కోరిక మేరకు కేవలం ఉపన్యాసాలు ఇచ్చి వెళ్లిపోవాలని అనుకుంటున్నా అని మాట్లాడారు. నిజానికి ప్రచారంలో భాగంగా మూడు హెలికాప్టర్లు, మూడు కార్లలో తిరుగుతూ రోజుకు ఎనిమిది బహిరంగ సభలను నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేశాము. కానీ, మనం అనుకున్నది జరగదు కదా. భగవంతుడు అనుకున్నట్లుగానే జరుగుతుంది. ప్రస్తుతం నేను ఎన్నికల్లో పోటీ చేయాలని.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లాలని ఆయన కోరుకుంటున్నారు. అందుకే పోటీ చేసేందుకు అవకాశం వచ్చింది. నన్ను ఎంపిక చేసినందుకు పార్టీ అంచనాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాను అని అన్నారు. కైలాశ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏడుగురు ఎంపీలు, ముగ్గురు కేంద్ర మంత్రులు వివిధ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగనున్నట్లు భాజపా జాబితాలో ప్రకటించింది. ఇదిలా ఉండగా.. కైలాశ్ గతంలో ఇండోర్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగానే కాకుండా అనేక ఉన్నత పదవుల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు ఆకాశ్ ఇండోర్ 3 స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## కావేరీ జలాలపై సుప్రీంలో సవాల్ చేస్తాం

- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య



బెంగుళూరు, సెప్టెంబర్ 27: తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం సిద్దరామయ్య... తమవద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని.. సెప్టెంబర్ 25 నాటికి కావేరీ బేసిన్లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడు లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చ గలుగుతున్నామన్నారు. ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే సరిపోతుందన్న సీడబ్ల్యూఆర్సీ ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేసారు.

# మరో వారం జైల్లోనే!

(మొదటిపేజీ తరువాయి)

వాయిదా పడుతున్నాయి. తాజాగా సుప్రీంతో పాటు, ఎపి ఎసిబి కోర్టుల్లో కూడా విచారణలు వాయిదా పడ్డాయి. చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సీజేఐ బెంచ్ మంగళవారానికి అంటే అక్టోబరు 3కు వాయిదా వేసింది. అక్టోబరు 3న పిటిషన్‌కి సంబంధించి అన్ని విషయాలు వింటామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు. తొలుత ఈ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం వద్దకు వెళ్లగా.. జస్టిస్ భట్టి ఈ పిటిషన్‌పై వాదనలు వినడానికి ఒప్పుకోని సంగతి తెలిసిందే. దీంతో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేయాలని సీజేఐ వద్ద మెన్షన్ చేశారు. బుధవారం ఉదయం త్రిసభ్య ధర్మాసనంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, రెండో న్యాయమూర్తిగా జస్టిస్ ఎస్వీఎన్ భట్ ఉన్నారు. జస్టిస్ భట్ ఈ పిటిషన్ విచారణకు నిరాకరించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా మాట్లాడుతూ... 'మై బ్రదర్ జస్టిస్ ఎస్వీఎన్ భట్టికి ఈ పిటిషన్ విచారణపై కొన్ని అంతరాలు ఉన్నాయి. మిస్టర్ హరీష్ సాల్వే మేం ఈ పిటిషన్‌ని మరో బెంచ్‌కి బదిలీ చేస్తామని అన్నారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను సిద్ధార్థ లూథ్రా సీజేఐ ముందు మెన్షన్ చేశారు. తక్షణమే లిస్టింగ్ చేయాలని కోరారు. చంద్రబాబు బెయిల్ కోరుకుంటున్నారా అని సీజేఐ ప్రశ్నించారు. తాము బెయిల్ కోరుకోవడం లేదని లూథ్రా తెలిపారు. త్వరగా లిస్ట్ చేయాలన్నది తమ మొదటి అభ్యర్థన అని.. మధ్యంతర ఉపశమనం కలిగించాలని రెండో అభ్యర్థన అని లూథ్రా అన్నారు. 17ఏ అనేది కేసు మూలాల నుంచి చర్చించాల్సిన అంశం అని అన్నారు. ఎఫ్‌ఐఆర్ ప్రకారం చంద్రబాబును కస్టడీలో పెట్టేందుకు అవకాశం లేని కేసు ఇదని చెప్పారు. ట్రయల్ కోర్టు జడ్జిని సంయమనం పాటించాలని చెప్పలేమని అన్నారు. జెడ్ కేటగిరీ, ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ ఉన్న వ్యక్తిని ఇలా ట్రీట్ చేస్తారా అని అన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయమని సిద్ధార్థ్ లూథ్రా అన్నారు. దీంతో విచారణను 3వతేదీకి వాయిదా వేశారు. ఈ క్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో అత్యవసర విచారణకు బ్రేక్ పడింది.. ఇటీవల చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో చంద్రబాబు సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం విచారణ ప్రారంభానికి ముందు.. ద్విసభ్య బెంచ్ విచారణకు విముఖత చూపింది. పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి విముఖత చూపించారు. దీన్ని సీజేఐ వద్ద ప్రస్తావించేం దుకు చంద్రబాబు తరపున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వెళ్లారు. అర్జంట్‌గా కేసును విచారించాలని చంద్రబాబు లాయర్లు కోరినప్పటికీ ద్విసభ్య బెంచ్ మొగ్గు చూపలేదు. వరుసగా కోర్టుకు రెండ్రోజుల సెలవుల నేపథ్యంలో ఈ పిటిషన్ పైన విచారణ వచ్చే వారం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇదిలావుంటే స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టులోనూ నిరాశే ఎదురైంది. చంద్రబాబు పిటిషన్‌లపై విచారణ వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్, రిమాండ్ పిటిషన్‌లపై విచారణ అక్టోబర్ 4కి వాయిదా వేస్తున్నట్టు విజయవాడ ఏసీబీ కోర్టు వెల్లడించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు లాయర్ల పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. మరోవైపు చంద్రబాబును మరిన్ని రోజులు కస్టడీకి ఇవ్వాలని సీఐడీ తరపు లాయర్ల హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో హైకోర్టులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ ఈనెల 29కి వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు ప్రకటించింది. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ కోసం ఎంతో ఉత్కంఠగా నెలకొన్నప్పటికీ మరో వారంపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# ప్రభుత్వాలకు గుదిబండగా పెన్షన్లు

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించేందుకే శాసనసభలో ప్రవేశపెట్టామని మంత్రి బుగ్గన తెలిపారు. భవిష్యత్‌లో వైద్యం మరింత అభివృద్ధి చెంది జీవిత కాలం పెరుగుతుంది. జీవితకాలం పెరగడంతో పెన్షన్లు ఇవ్వడం ప్రభుత్వాలకు భారంగా మారనుంది. అమెరికాలో కూడా ఓపీఎస్ భారంగా మారడంతో అక్కడి రాష్ట్రాలు ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నాయి. భావి తరాల గురించి మర్చిపోతే ఓపీఎస్ అంటే వచ్చే పదేళ్లు బాగానే ఉంటుంది. పదేళ్ల తరువాత ఓపీఎస్ కాదు.. వేతనాలు కూడా ఇవ్వలేం. సీపీఎస్‌కు ఇవాళ ఎంత అవుతుందో అంతకు నాలుగున్నర రెట్లు.. ఎక్కువ భవిష్యత్‌లో అవుతుంది అనే రిపోర్టు ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే అన్ని రాష్ట్రాలు నోటిఫికేషన్లు ఇచ్చాయని బుగ్గన పేర్కొన్నారు. చాలాసార్లు ఆలోచించి అందరి ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే ఉద్యోగుల విషయంలో ఈ నిర్ణయాలు తీసుకున్నా మని మంత్రి బుగ్గన వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఉన్న పెన్షన్ స్కీమ్‌ను అధ్యయనం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మనదే మెరుగైన స్కీమ్ అని, ప్రభుత్వ ఉద్యోగులను చంద్రబాబు పట్టించుకోలేదని చెప్పారు. జీపీఎస్‌తో ప్రభుత్వం రూ.2500 కోట్ల అదనపు భారం పడుతోందని.. ఇకపోతే ఏపీ శాసన సభలో రెండు కీలక బిల్లులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెట్టారు. ఈక్రమంలోనే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లు, ఏపీ అప్రోప్రియేషన్ బిల్లులకు ఆమోదం లభించింది. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు నుంచి ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్నారో వారందరినీ రెగ్యులరైజ్ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని మంత్రి బుగ్గన తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయాలు సీఎం జగన్ కమిట్మెంట్‌కి నిదర్శనం అని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు గతంలో రూ.3వేల మాత్రమే ఇచ్చేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశా వర్కర్ల జీతాలను రూ.10 వేలకు పెంచామన్నారు. అలాగే 108 డ్రైవర్లకు జీతాలు పెంచామని తెలిపారు. హామీ ఇచ్చిన మేరకు ప్రతి విభాగానికి మేలు చేకూర్చామన్నారు. ఉద్యోగుల జీతాల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# వారికి శిక్ష పడాల్సిందే..

అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): అసెంబ్లీ సమావేశాలు చివరి రోజు కొనసాగుతున్నాయి. సమావేశాల్లో భాగంగా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు స్కామ్‌పై సభలో చర్చ జరిగింది. ఈ క్రమంలో టీడీపీ నేత లింగమనేని రమేష్ పొలం మధ్యలో నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వచ్చేలా ప్లాన్ మార్చారని తీవ్ర విమర్శలు చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. కాగా, అసెంబ్లీలో పేర్ని నాని మాట్లాడుతూ.. రాజధానిపై చంద్రబాబు రోజుకో డ్రామా నడిపారు. చంద్రబాబు ప్రభుత్వంలోని అవినీతి కథల్లో ఇది కూడా ఒకటి. దోపిడీకి దొంగలు రెక్కీ చేసినట్టుగా రింగ్ రోడ్డు స్కామ్ జరిగింది. ఇది కేబినెట్ నిర్ణయమంటూ చంద్రబాబు కబుర్లు చెప్పారు. మాస్టర్ ప్లాన్ పేరుతో స్కామ్ నడిపించారు. లింగమనేని రమేష్ పొలం మధ్యలో నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వచ్చేలా ప్లాన్ మార్చారు. హెరిటేజ్ సంస్థ, నారాయణ కాలేజీల కోసం ప్లాన్ మార్చారు. ఏ-14గా ఉన్న లోకేష్ ఐఆర్ఆర్తో నాకేం సంబంధం అంటున్నారు. 2008 నుంచి 2017 వరకు హెరిటేజ్ సంస్థకు లోకేష్ డైరెకర్‌గా ఉన్నారు. లోకేష్ హెరిటేజ్ సంస్థకు డైరెక్టర్‌గా ఉన్నప్పుడే అమరావతిలో భూములు కొనాలని నిర్ణయించారు.

**నారా భువనేశ్వరి సూక్తులు..**


చంద్రబాబు, నారాయణ దళితుల పేదల నుంచి అసైన్డ్ భూములను లాక్కున్నారు. చట్టం ప్రకారం అసైన్డ్ భూములు లాక్కోవడం సాధ్యం కాదని చెప్పినా వినలేదు. న్యాయపరమైన చిక్కులు వస్తాయని చెప్పినా జీవో-41 విడుదల చేశారు. దొంగలు రెక్కీ చేసినట్టుగా ఇన్నర్ రింగ్ రోడ్డు స్కామ్ చేశారు. కేసులు ఎక్కువగా ఉన్నవారికి నామినేటెడ్ పదవులు ఇస్తామన్న లోకేష్ ఇప్పుడు ఎక్కడ?. ఇక్కడ యువతను రెచ్చగొట్టి ఇప్పుడు ఢిల్లీలో తిరుగుతున్నారు. రూ.371 కోట్లకు ఇంత రాద్ధాంతం దేనికని నారా భువనేశ్వరి సూక్తులు చెబుతున్నారు. రూ. 371కోట్లు టిప్పే అనుకుంటే అమరావతిలో 10 ఎకరాలు ఎందుకు కొన్నారు?.

**ఎకరం భూమి తక్కువకు కొనుగోలు..**

ఇన్నర్ రింగ్ రోడ్డును అటు తిప్పి.. ఇటు తిప్పి పాల కంపెనీకి 5 ఎకరాలు ఇచ్చారు. దేశభక్తితోనే నా ఇల్లును చంద్రబాబుకు ఇచ్చినట్టు లింగమనేని హైకోర్టులో చెప్పారు. సీఎం పదవి పోయిన వెంటనే రూ.27లక్షలు లింగమనేనికి అద్దె ఇచ్చారు. రూ.27లక్షల లావాదేవీలపై నారా, లింగమనేని కుటుంబాలు చెప్పవు. రాజధాని ఏర్పాటుపై కమిటీ ఇచ్చిన రిపోర్టును చంద్రబాబు తుంగలో తొక్కారు. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో రాజధాని ఏర్పాటుకు జీవో ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్‌కు ఒప్పుకోని వారిని ఏ-2, ఏ-14 బెదిరించారు. ప్రభుత్వ భూమిని గవర్నమెంట్ లాక్కుంటుదని భయపెట్టారు. ఎకరం భూమిని రెండు నుంచి ఐదు లక్షలకే రాయించుకున్నారు. ఇలాంటి వాళ్లకు శిక్ష పడాల్సిందే అని అన్నారు.

# రూ.50 కోట్లతో రహదారి భద్రతా నిధి..

- సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశాలు జారీ



అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): రహదారి భద్రత కోసం రూ.50 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో రహదారి భద్రతా అంశంపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. రహదారి ప్రాజెక్టుల అంచనాలో 2 శాతం రహదారి భద్రతా నిధికి జమ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారికి సీటు బెల్టు వాడకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారుల్లో జంక్షన్‌లను మెరుగుపర్చి, బ్లాక్ స్పాట్లను సరిదిద్దాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రార్ధనా మందిరాల పరిసరాల్లో ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయటంతో పాటు ప్రధాన రహదారుల వెంబడి ప్రమాదకరమైన హోర్డింగ్లు, ఫ్లెక్సీలను తొలగించాలన్నారు.

## నేడు మిలాద్ నబీ సెలవు

- ప్రభుత్వం ప్రకటన

అమరావతి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): ప్రభుత్వం మిలాద్‌ఉన్న బీ సందర్భంగా సెలవు ప్రకటించింది. ఈ నెల 28 గురువారం నాడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు డిక్లేర్ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం జారీ చేశారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినం(మిలాద్ ఉన్ నబీ పండుగ)ను పురస్కరించుకుని ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రవక్త మహమ్మద్‌ను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారని.. అందుకే ఆ రోజున.. ఆయనను స్మరించుకుంటూ ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకుంటారు ముస్లిం సోదరులు. ఇటు తెలంగాణలో కూడా 28న సెలవు దినంగా ప్రకటించారు. ఇటు హైదరాబాద్‌లో మిలాద్ ఉన్ నబీతో పాటుగా వినాయక నిమజ్జనాలు ఒకే రోజు వచ్చాయి. దీంతో ముస్లిం మత పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం పెద్దలు ఈసారి మిలాద్ ఉన్ నబీని మరో తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. ముందు జాగ్రత్తగా మిలాదున్ నబి ర్యాలీలు రద్దు చేస్తున్నట్టు పాతబస్తీ మత పెద్దలు సౌత్ జోన్ డీసీపీతో మాట్లాడిన తర్వాత చెప్పారు. టు హిందూ సంఘాలు.. ఇటు ముస్లిం మత పెద్దలను కలిసి రిక్వెస్ట్ చేశారు. దీంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.


## ట్రంప్ మోసగాడే

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందాలు చేసుకోవడంతోపాటు, అక్రమంగా రుణాలు పొందారని న్యాయమూర్తి ఆర్థర్ ఎంగ్రోన్ తెలిపారు. తన ఆస్తుల విలువను డాక్యుమెంట్లలో భారీగా చూపించి, పలు బ్యాంకులు, బీమా సంస్థలను, ఇతరులను ట్రంప్ మోసం చేశారన్నారు. జిన్హువా వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం కేసు విచారణ నేపథ్యంలో ట్రంప్కు సంబంధించిన కొన్ని వ్యాపార సంస్థల లైసెన్స్లను రద్దు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా ట్రంప్, అతని ముగ్గురు పిల్లలు సంయుక్తంగా వారి కంపెనీల విలువను పెంచి, బ్యాంకులు, బీమా సంస్థలకు చూపారని న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ ఆరోపించారు. ట్రంప్‌కు, ఆయన సంతానానికి 250 మిలియన్ డాలర్ల జరిమానా విధించాలని, న్యూయార్క్‌లో ట్రంప్ వ్యాపారం చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. ట్రంప్‌కు విధించాల్సిన శిక్షపై నిర్ణయం తీసుకునే ముందు న్యూయార్క్ జడ్జి ఆర్థర్ ఎంగ్రోన్ అక్టోబర్ 2న నాన్-జ్యూరీ ట్రయల్ని నిర్వహించాలని భావిస్తున్నారు. కాగా తాను ఎలాంటి తప్పు చేయలేదని ట్రంప్ చాలా కాలంగా వాదిస్తున్నారు. విచారణకు ముందే తనపై ఉన్న కేసును కొట్టివేయాలని అతని లాయర్లు న్యూయార్క్ న్యాయమూర్తిని గతంలో కోరారు. కాగా న్యూయార్క్ జడ్జి ఇచ్చిన తీర్పు.. 2024 రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వానికి ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బకానుంది.

## ఆడబిడ్డలపై దురాగతాలు..

(మొదటిపేజీ తరువాయి)



తానేటి వనిత, మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు. విద్యార్థిని హత్యను అనుమానాస్పద మృతి అని అధికారులు కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని సందే హాలు వ్యక్తమవుతున్నాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బాలిక తల్లిదండ్రుల ఆందోళనను, వేదనను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అం తేకాదు విజయనగరం జిల్లాలో తుగుట్టలో దళిత బాలికపై సామూ హిక అత్యాచార ఘటన కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డల రక్షణ, శాంతిభద్రతల స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఆడపిల్లలు, మహిళ లకు రక్షణ కరువైందన్న మాట వాస్తవమని పేర్కొన్న పవన్ కళ్యాణ్ ఏపీలో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలను వేధించే వాళ్లపై కఠినంగా వ్యవహరించకుండా పోలీసుల చేతులను పాలకపక్షం కట్టి వేస్తోందని పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకసార్లు ఏపీలో మహిళలకు రక్షణ కరువైందని పేర్కొన్న పవన్ కళ్యాణ్ తాజాగా మరోమారు మహిళా రక్షణపై వైసిపి సర్కారును ప్రశ్నించారు.

## రాష్ట్రాన్ని దోచుకుని కోట్లు పోగేశారు

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో దోచుకున్నారన్నారు. 6 నెలల్లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని లోకేష్ చెబుతుంటే అందరూ నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. కుంభకోణాల్లో ఇరుక్కున్న లోకేష్.. ఢిల్లీ పారిపోయాడని విమర్శలు గుప్పించారు. కాళ్ల నుంచి కళ్ల వరకూ భయంతో లోకేష్ వణికిపోతున్నాడని మంత్రి ఆర్కే రోజా సెటైర్లు వేశారు. ఎర్ర బుక్‌లో రాసుకుంటానని బెదిరిస్తున్న నారా లోకేష్.. సీఐడీ మెమోలో ఆయన పేరు రాశారని గుర్తు ఉంచుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లో 2 శాతం షేర్లు అమ్మితేనే 400 కోట్లు వస్తాయని భువనేశ్వరి చెబుతున్నారని.. అంటే చంద్రబాబు ఆస్తి 20 వేల కోట్లా అని ఆర్కే రోజా నిలదీశారు. ఈ ఆస్తుల విషయం చంద్రబాబు తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారా అని మంత్రి రోజా ప్రశ్నించారు. ఖర్జూర నాయుడు చంద్రబాబుకు, ఆయన తమ్ముడికి చెరో ఎకరం భూమి మాత్రమే ఇచ్చారని.. అక్కడి నుంచి లక్షల కోట్లకు చంద్రబాబు ఆస్తి ఎలా పెరిగిందని మంత్రి రోజా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఇల్లు రూ. 600 కోట్లు అని చెప్పిన ఆర్కే రోజా.. భువనేశ్వరి, లోకేష్ 118 కోట్ల రూపాయల నోటీసులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల్లో ఉంటున్న తెలుగు వారందరూ.. చంద్రబాబు పాల్పడ్డ కుంభకోణాల గురించి తెలుసుకోవాలని మంత్రి రోజా సూచించారు. భువనేశ్వరి, బ్రహ్మణి అబద్ధాలు చెబుతుంటే.. ఎన్టీఆర్ కూతురు, మనవరాలు అనే గౌరవం కూడా పోతుందన్నారు. చంద్రబాబు టీమ్ వర్క్‌గా కుటుంబ సభ్యులు అంతా దోపిడీలో భాగస్వామ్యం అయినట్టు ప్రజలకు స్పష్టంగా అర్థం అయిందని మంత్రి ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఇక తనయుడి వంతు

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న లోకేష్ తరపున న్యాయవాదులు హైకోర్టులో ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ కేసులో ఏ14గా లోకేష్ ఉన్న సంగతి తెలిసిందే. రాజధాని పేరుతో అమరావతిలోని అన్ని రోడ్లను కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) వేసే ప్రాజెక్టు పేరిట నాటి టీడీపీ సర్కార్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడింది. ఈ విషయంపై వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) ఫిర్యాదుతో ఏపీ సీఐడీ రంగంలోకి దిగింది. దర్యాప్తులో భాగంగా ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద గతేడాది ఏప్రిల్లో సీఐడీ కేసు నమోదు చేసింది. దర్యాప్తు తదనంతరం.. ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమ అలైన్మెంట్ కేసులో చంద్రబాబును ప్రధాన ముద్దాయిగా సీఐడీ పేర్కొంది. అయితే.. ఈ కేసులో ఇప్పటికే ఏ-1గా చంద్రబాబు, ఏ-2గా నారాయణను పేర్కొన్న సిట్ నారా లోకేశ్‌ను ఏ-14గా పేర్కొంటూ విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో మంగళవారం ప్రత్యేక మెమో దాఖలు చేసింది. ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్మెంట్‌లో మార్పులు చేసి నారా లోకేష్ లబ్ది పొందాలని ప్రయత్నించారని అభియోగాలు నమోదు చేసింది ఏపీ సీఐడీ. తన తండ్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇన్నర్ రింగ్ రోడ్ విషయంలో జరిగిన స్కామ్‌లో నారా లోకేష్ కీలక భూమిక పోషించారని, అలైన్మెంట్ ఖరారులో అక్రమాలతో హెరిటేజ్ ఫుడ్స్ కోసం భూములను నారా లోకేష్ కొల్లగొట్టినట్లు దర్యాప్తు సంస్థ సీఐడీ నిర్ధారించుకుంది. చంద్రబాబు, నారాయణ, లోకేష్‌తోపాటు లింగమనేని రమేశ్, రాజశేఖర్లు, అలాగే.. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను కూడా ఈ కేసులో నిందితులుగా పేర్కొంది ఏపీ సీఐడీ. అయితే నారాయణ ఇప్పటికే ఈ కేసులో ముందస్తు బెయిల్ పొందారు.

## అంగన్‌వాడీ సెంటర్లకు నులి పురుగుల మాత్రలు పంపిణీ



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలోని బంగారుపాళ్యం ఐసిడిసి ఆఫీస్ నందు అంగన్వాడీ సెంటర్ 51 మంది టీచర్లకు విటమిన్ కాపసుల్స్ మరియు ఆల్బెండజబుల్ నులి పురుగుల మాత్రలు పంపిణి, మరియు పోసక పదార్థాలు మహిళలు గర్భిణీ మహిళలు తీసుకోవల్సినది జాగ్రత్తలు పై అవగాహన బంగారుపాళ్యం గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా 51 అంగన్వాడీ సెంటర్స్ కు ఉచితంగా పంపిణి గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు శేషాద్రి గారు మాట్లాడుతూ 1 నుండి 5 సంవత్సరాల పిల్లలకు విటమిన్ ద్రవం వేసినచో వారికి కంటి జబ్బులు రాకుండా, బలంగా ఆరోగ్యంగా ఉంటారని, మరియు ఆల్బెండజబుల్ మాత్రలు సగం మాత్ర పిల్లకు వేసినచో వారి కడుపులో వున్న నులి పురుగులు మలం ద్వారా బయిటికి వచ్చి కడుపు శుభ్రం చేయును అన్నారు. ఈరోజు కాపసుల్స్ ఎలా వాడాలో కరపత్రాలు పంచుతూ ఉచితం గా సరపర చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపెర్వైసర్స్ రెడ్డీరాణి, జయశ్రీ, హేమ మరియు అంగన్వాడి 51 టీచర్స్ హాజరైనారు సూపెర్వైసర్స్ మాట్లాడుతూ గ్రేడ్స్ సంస్థ శేషాద్రి గారు చిన్న పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ విటమిన్ టాబ్లెట్స్ మండలంలో ఇది 4 వ సారి సరఫరా చేయడం చాలా మంచి పని అంటూ అన్నారు.

## బంగారుపాలెం పోలీస్ స్టేషన్ అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఎస్పి



బంగారుపాలెం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : బంగారుపాలి మండలంలోని బుధవారం పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి. అకస్మాత్తుగా బంగారుపాలెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బంగారుపాలెం మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణములో ఉన్న రికార్డులను. సిబ్బంది సక్రముగా డ్యూటీలకు వస్తున్నారా లేదా అని సీఐ నాగరాజు రావును. ఎస్ఐలను వారి సిబ్బంది లను సక్రముగా డ్యూటీలకు వస్తున్నారు లేదా ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఇందులో బంగారుపాలెం మండలంలోని 41 పంచాయతీలో ఏ సమస్య ఉన్న ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వస్తే వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా పోలీస్ సిబ్బంది ముందుండే విధంగా చూడాలని ఎస్ఐలకు తెలియజేశారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ నిర్మించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న మా సిబ్బందికి ముందుండి పరిష్కరిస్తారని మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు రావు, ఎస్ఐ, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తొలి అరుణ కిరణం

తొలి పొద్దులో తొలి అరుణ కిరణమై
ప్రపంచలోని సమస్త సమాచారాన్ని
మన ముంగిటకి చేరవేస్తున్నపాత్రికేయులకి
వందనాలు..!

నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతు

ఊపర్ షేర్వాణి, అందర్ పరేషానీ' చందంగా బ్రతుకు
బండి సాగిస్తున్న పాత్రికేయులకి వందనాలు..!

రాత్రి అనక పగలనకా కష్టపడుతూ...

సామాజిక స్పృహ, అంకితభావం, నైతిక విలువలతో
పాత్రికేయ వృత్తికి వన్నె తెస్తున్న పాత్రికేయులకి
వందనాలు..!

కదిలే కాలంలో పరుగెత్తుతూ
పండుగ పబ్బం అనేవి లేకుండా

దళారుల అఘాయిత్యాలకు ఆదరకుండా బెదరకుండా

నిజాలను నిర్భయంగా మోసుకొస్తున్న

పాత్రికేయులకి వందనాలు..!

గుండె నిండా బాధలు పెట్టుకున్న చెదరని చిరునవ్వుతో

ముందుకు సాగుతున్న ఓ అద్భుత రథ సారథి

మీ ప్రయాణం నిత్యనూతన చైతన్యంతో,
సంతోషాలతో సాగిపోవాలని కోరుకుంటూ...



మంజుల పత్తిపాటి (కవయిత్రి)
చరవాణి : 9347042218

# టూరిజం రంగంలో ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలు

- చిత్తూరు మేయర్
- ప్రాచీన ప్రదేశాలు పర్యాటక ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది
- రాబోయే తరాల వారికి మన సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు విలువలు తెలియజేసిన వారు అవుతాము
- జిల్లా రెవిన్యూ అధికారి






చిత్తూరు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : పర్యాటక రంగం అభివృద్ధి చెందితే వారసత్వ సంపద సంస్కృతి అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు అవుతాయని చిత్తూరు నగర మేయర్ ఆముద అన్నారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా చిత్తూరు నగరంలోని గాంధీ సర్కిల్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చిత్తూరు నగర మేయర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, నగర కమిషనర్ అరుణ, నెహ్రూ యువ కేంద్రం అధికారి ప్రదీప్, బాబురెడ్డి, నగరపాలక హెల్త్ అధికారి శ్రీనివాస్‌లతో పాటు పలువురు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్న 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని అత్యంత ప్రసిద్ధి చెందిన ప్రదేశాలు ఉన్నాయని వాటి గురించి ఇతరులకు తెలియజేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా స్వయంభు గా వెలిసిన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుడు, చిత్తూరు ఫారెస్ట్, భూమిరెడ్డిపల్లి రిజర్వాయర్, కలవగుంట రిజర్వాయర్ వంటి ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఎంతోమంది పర్యాటకులు రావడం జరుగు తుందని మరింతగా ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ప్రాచీన సంపదలకు నిలయం అని పర్యాటక రంగం అభివృద్ధికి తగు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని జిల్లాలో కాణిపాక వరసిద్ధి వినాయకుడి ఆలయంతో పాటు బోయకొండ గంగమ్మ ఆలయం నకు ప్రధానంగా రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులుపర్యాటకులు రావడం జరుగు తునన్నారు. అదే విధంగా కుప్పంలోని ననియాల ప్రాజెక్టు, రాజుల కోట, కైగల్ వాటర్ ఫాల్స్ వంటి ప్రాంతాలు ఎంత గానో ప్రసిద్ధి చెందాయని మన ప్రాచీనుల సంపద సంస్కృతిలా చిహ్నంగా నిలిచాయని వీటి గురించి మరింత ప్రాచుర్యం కల్పించి పర్యాటకులను మరింతగా ఆకర్షించే విధంగా తగు చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకోవడం జరిగిందని, అదే స్ఫూర్తితో అందరూ తీసుకోవాలని అన్నారు. చిత్తూరు నగర కమిషనర్ అరుణ మాట్లాడుతూ ప్రాచీన సంపదను కాపాడుకోవడంతో పాటు వాటి యొక్క విశిష్టతను కూడా అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని మరింతగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకొని ఉద్యోగ ఉపాధిని పెంపొందించు కోవాలనన్నారు.

# అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణం

- మూలము తప్పదు ప్రభుత్వానికి హెచ్చరిక
- ఏ తప్పు చేయని మా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పైన కచ్చా సాధించడం వైసిపి ప్రభుత్వం తగదు



బంగారుపాలెం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు బెంగళూరు చెన్నై జాతర దారి పక్కనే బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతి అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ రోజువారి జరిగే రిలే నిరాహార దీక్షలో చిత్తూరు జిల్లా యువత ప్రధాన కార్యదర్శి కొల్లేరు అమర్నాథ్ నాయుడు గారు మరియు యాదమరి మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు మురుగేష్ యాదవ్ గారు బంగారుపాలెం మండల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మన చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును మన రాష్ట్ర తెలుగు వారందరూ ఉన్నత స్థానంలో ఉండాలని ప్రతినిత్యం ఆలోచించే వ్యక్తి భవిష్యత్తులో30 సంవత్సరాలు తర్వాత ఈ రాష్ట్రం ఎలా ఉండాలో ఈ దేశం ఎలా ఉండాలో ఊహించుకొని ఆ విధంగాప్రణాళికను రూపొందించుకున్న వ్యక్తి అటువంటి వ్యక్తిని అక్రమ కేసులో ఆధారాలు లేకుండా చార్జిషీట్లో పేరు లేకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా అరెస్టు చేయడం చాలా బాధాకరం అని ఆవేశం వ్యక్తం చేశారు వారికి నా ధన్యవాదాలు తెలుపుతూ రేపు నుంచి జరిగే రిలే నిరాహార దీక్షలో బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఇదేవిధంగా ఒక స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆశిస్తూ బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తునరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జెసిపి శివ. రైతు నాయకుడు రాజేంద్రనాయుడు. తగురు తగ్గువారిపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు.వైస్ సర్పంచి లోకనాథ్ నాయుడు. వంశీ. మండల ప్రచార కార్యదర్శి జాకీర్. హుస్సేన్. రఘు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు.సర్పంచి భర్త బాబు. రాధాకృష్ణ. రాదన్న పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. రాధిక. దేవాని. భువనేశ్వరి. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజు. తుమ్మ కుప్పం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రమేష్ బాబు. గిరిబాబు. కుమార్ స్వామి నాయుడు. పరువు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైభవంగా త్రిశూల స్థానం

కాణిపాకం, సెప్టెంబర్ 27, మనం న్యూస్.: వినాయకుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకుని ధ్వజ అవరోహణం సందర్భంగా ఉదయం వైభవంగా త్రిశూల స్నానం నిర్వహించారు ప్రధమంగా స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ అన్వేటి మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం యాగశాలలోని పుట్టమను వేసిన అంకురాలను మంగళ వాయిద్యాలతో మధ్య మేళా తాళదునుల మధ్య స్వామి వారి పుష్కరిణిలో తెలిపారు తదుపరి పుష్కరిని వద్ద స్వామివారి త్రిశూలానికి సాంప్రదాయ బద్దంగా అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకం జరిపే పుష్కరణిలో త్రిశూల స్నానం జరిపించారుఆనందోత్సవంతో వసంతోత్సవందోస అవరోహణం సందర్భంగా బుధవారం ఉదయం కానిపాకంలో ఆలయ ఉభయ దారులు ఆలయ సిబ్బంది ఆనందంతో వసంతోత్సవాలు జరుపుకున్నారు త్రిశూల స్నానం అనంతరం పుష్కరీలో మునిగి రంగులు చల్లుకున్నారు వసంతోత్సవంలో పలు రాష్టం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్ చైర్మన్ మోహన్ రెడ్డి ఏఈవోలు ఆలయ సిబ్బంది ఉభయదారిలో పాల్గొన్నారు

## వైభవోపేతంగా వడయాత్తు ఉత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : వసతి వినాయక స్వామివారికి బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి రోజున ఉత్సవం నిర్వహించడం మానవయితే ఈ ఉత్సవానికి కాకర్ల వారి పల్లి చెందిన గాలి ఉమాపతి నాయుడు ఉభయదారులుగా వ్యవహరించారు ఉత్సవాల్లో అలసిన స్వామి వారికి మూల విగ్రహాన్ని పాలు పెరుగు నెయ్యి పంచామృత ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం స్వామివారికి ఉద్య పప్పు వడలు పెసరపప్పు పాయసం నైవేద్యంగా సమర్పించారు ధూప దీప నైవేద్యాలతో విశేష సమర్పణ చేశారు తీర్ధ ప్రసాదాలు భక్తులకు అందజేశారుఏకాంత సేవలో వినాయకుడునవరాత్రి ఉత్సవాల ముగింపు రోజున రాత్రి స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు ఈ ఉత్సవానికి కాణిపాకంకు చెందిన సోమశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులో బైధాలుగా వ్యవహరించారు ఉత్సవాలు రాసిన సిద్ధ బుద్ధి సమేత వినాయక స్వామి వారికి ఉత్సవమూర్తులకు ఏకాంత సేవ నిర్వహించారు

## అక్టోబరు 27 న డ్రాఫ్ట్ పబ్లికేషన్

- 600 ఓటర్లకు మించి ఒకే చోట ఓటర్లు ఉంటే ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది
- జిల్లా రెవిన్యూ అధికారి

చిత్తూరు, సెప్టెంబర్ 27, మనం న్యూస్: గత వారం రోజులుగా 3,796 దరఖాస్తులు ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు రావడం జరిగిందని,అక్టోబర్ 17న పోలింగ్ కేంద్రాల జాబితా, అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. బుధవారం డిఆర్ఓ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలో ఓటర్ల జాబితా మార్పులు చేర్పులకు సంబంధించి ఫామ్ 6కు సంబంధించి 1715,ఫామ్ 7 కు సంబంధించి 790, ఫామ్ 8కి సంబంధించి 1291 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఒకే ప్రదేశంలో 600 మందికి పైగా ఓటర్లు ఉన్నట్లయితే ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి సెప్టెంబర్ 29లోపల ప్రతిపాదనలు పంపాలనన్నారు. తొలగింపులకు సంబంధించి తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా డిఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం తరపున గంగరాజు, సిపిఐ నుంచి నాగరాజన్, కాంగ్రెస్ నుంచి పరదేశి, వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ ప్రతినిధులుగా హాజరయ్యారు

# రహదారుల నిర్మాణాలతో ప్రజాభివృద్ధి పెరుగుతుంది

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 27, మనం న్యూస్: నూతన రహదారులను తీసుకురావడం, అంతర్గత రోడ్లను ఆధునికరించడం వలన ప్రజాభివృద్ధి పెరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అలిపిరి మెయిన్ రోడ్డులోని మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న స్లిప్ వే రోడ్డు నిర్మాణ పనులను అదేవిధంగా మునిసిపల్ పార్క్ నుండి దోభీ ఘాట్ మీదుగా సత్యనారాయణ పురం వరకు నిర్మించబోతున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును గురువారం భూమన అభినయ్ రెడ్డి పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఇప్పటికే తిరుపతి నగరంలో పూర్తి కాబడి అందుబాటులోకి వచ్చిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, అంతర్గత రోడ్లను ఆధునికరించడం వలన ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉపయోగంలోకి రావడం జరిగిందని, ట్రాఫిక్ కష్టాల నుండి ప్రధాన రహదారుల్లో వాహనాలు సౌకర్యవంతంగా, త్వరగా వెలుతున్నాయని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వ గీత, అనీష్ రాయల్, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపియాదవ్, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, ఎలక్ట్రికల్ డిఈ నరేంధ్ర, మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ సమన్వకర్త పులికంటి గోపినాథ్ రెడ్డి, నాయకులు బస్వ బాలసుబ్రమణ్యం, షఫి అహ్మద్ ఖాద్రి, విజయ్, కోదండ, కట్టా బాలాజీ, సురేంధ్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఫార్మా ముఖ్యమైనది



రామచంద్రాపురం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: నేటి సమాజంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఫార్మా రంగం ముఖ్యమైనదని కౌటిల్య ఫార్మా ఇన్స్టిట్యూట్, తిరుపతి డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. రామచంద్రాపురం మండలంలోని వెంకట్రామాపురం లో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు బుధవారం తిరుపతి కౌటిల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సంయుక్తంగా ఫార్మసీ రంగంలో ఉద్యోగ అవకాశాలు అనే అంశం పైన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ విద్యను అభ్యసించిన వారికి ఎన్నో రకాలుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఫార్మసీరంగం ఎంతో వేగంగా విస్తరిస్తున్నదని తెలియజేశారు. ముఖ్య అతిధి ఎన్ఎస్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అవకాశాలు పొందటం కోసం నిష్ణాతుల నుంచి మార్గదర్శకత్వం తీసుకోవాలన్నారు. ఫార్మసీ రంగంలో నూతన ఔషధాల అభివృద్ధి, ఉత్పత్తి వేగవంతంగా జరుగుతుండటం వలన కొన్ని మెలకువలతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. కౌటిల్య ఇన్స్టిట్యూట్ బిజినెస్ మేనేజర్ ప్రేమచం ద్రారెడ్డి మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఎంతో ఉన్నత స్థితికి చేరవచ్చునని అన్నారు. సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా రాణించాలంటే ముందస్తు ప్రణాళికలు అవసరం అన్నారు తాము చేసే పనిలో విలువలకు కట్టుబడి పనిచేస్తే మంచి పేరుతో పాటు ఉన్నతమైన ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరస్పాండెంట్ సుమలత, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపినగిరి నియోజకవర్గం పుత్తూరులో ఎగ్జిబిషన్



పుత్తూరు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : ఆసక్తిగా సాగిన నరేంద్ర మోదీ గారి జీవిత ప్రయాణాన్ని తెలియజేసే 73 ఫోటో ప్రదర్శన కార్యక్రమంసేవ పక్షోత్సవాల్లో భాగంగా, పుత్తూరు మండలం హిమజ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన నరేంద్ర మోదీ గారి జీవిత ప్రయాణాన్ని తెలియజేసే ప్రదర్శనను బిజెపి మహిళా మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషిధ రాజు గారు ఆధ్వర్యంలో జరిగింది. నిషిధ రాజు మాట్లాడుతూ 2014 వసంవత్సరం నుండి నేటివరకు ప్రధానిగా నరేంద్ర మోడీ గారు దేశానికి చేసిన సేవలను, తెచ్చిన ఆర్థిక సంస్కరణలను మరియు కొత్త పార్లమెంట్ భవనంలో పార్లమెంట్ సమావేశం లో నారీ శక్తి వందన్ చట్టం పార్లమెంట్ మరియు అసెంబ్లీలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన చట్ట సవరణల ద్వారా సాధించిన ప్రగతి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిదే అని పేర్కొన్నారు మరియు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డును 105 మందికి పంచడం జరిగింది. ఈకార్యక్ర మంలో పుత్తూరు మండలం అధ్యక్షుడు జు శ్రీధర్. స్టేట్ ఓబీసీ కౌన్సిల్ నెంబర్ వేలయుధం, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యారాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ , జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి భువనేశ్వరి, జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శంకర్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు రామచందర్ రాజు, పుత్తూరు మండలం ప్రధాన కార్యదర్శి మునుస్వామి నగరి మండల అధ్యక్షుడు పొన్నప్పన్, పుత్తూరు మండలం ఉపాధ్యక్షుడు మధు, ఓబిసి అధ్యక్షుడు హరి, నింద్ర మండల అధ్యక్షుడు గుణ, వడమల పేట మండలం ఎస్సి మోర్చా అధ్యక్షుడు సుబ్రమణి, వడమల పేట సీనియర్ నాయకులు జగదీష్, చీమ సుబ్రహ్మణ్యం రాజు, పుత్తూరు మండలం సీనియర్ నాయకుడు శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రుణాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధి మెరుగు పరుచుకోవాలి

- పిఎం విశ్వ కర్మ యోజన పథకంను చేతి వృత్తుల లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలు పెంచుకోవాలి
- ఎంపీ

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : ఋణ వితరణ మహోత్సవంలో భాగంగా అందచేసే రుణాలను లబ్దిదారులు, మహిళా సంఘాలు ఆదాయ వనరుల పెంపుదల కొరకు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి మరియు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.బుధవారం సాయంత్రం పట్టణ జీవనోపాదుల కేంద్రంలో కేంద్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన రుణ వితరణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎల్డిఎం, పిడిలు మేప్మా, డిఆర్డిఎ, మహిళా సంఘాల సభ్యులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలలో మంచి యూనిట్ల స్థాపన కొరకు మహిళా సంఘాలకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించే





గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. ఫిష్ ఆంధ్ర యూనిట్లు సరికొత్త కార్యక్రమం అని రాష్ట్రంలో తిరుపతి జిల్లా ఇందులో ముందంజలో ఉందని, ఇలాంటి మంచి యూనిట్లను స్థాపించాలని సూచించారు. జాతీయ బ్యాంకులు ప్రభుత్వ పథకాల్లో మంచి సహకారం అందిస్తున్నాయని, ప్రైవేట్ బ్యాంకులు మరింత ముందుకు రావాలని కోరారు. ఫిష్ ఆంధ్ర యూనిట్‌కు లోన్లు అందిస్తున్న బ్యాంకర్లను అభినందించారు. చేపల ఉత్పత్తులను దేశంలో ఎక్కువగా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, మనం చేపలను తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం అని ఇలాంటి యూనిట్లను మరిన్ని స్థాపించాలని కోరారు. మహిళా సంఘాలు లక్షాధికారి నుండి కోటీశ్వరులుగా పెద్ద పెద్ద యూనిట్లను స్థాపించేలా ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర పథకం పిఎం విశ్వ కర్మయోజన ద్వారా చేతి వృత్తుల వారు సంబంధిత సచివాలయంలో అప్లై చేసుకునేలా గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించి సంబంధిత లబ్ధిదారులకు తోడ్పడాలని, రిజిస్ట్రేషన్‌లు ప్రారంభమయ్యాయని, బ్యాంకులు సహకారం అందించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర పథకాలను లక్ష్యాల మేరకు సకాలంలో మంజూరు మరియు గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన పెంపొందించేలా అధికారులు, బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పథకం మహిళలకే అందజేస్తున్నారు అని అన్నారు. 19 వ శతాబ్దంలో జిడిపిలో చైనా, భారత్ రెండు ఒకే స్థాయిలో ఉండేవని, కాల క్రమేణా మార్పులు జరిగాయని, నేడు జిడిపి వృద్ధి చెందుతోందని అన్నారు. పర్యాటక రంగం చాలా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అని, తిరుపతి జిల్లాలో తిరుమల వేంకటేశ్వర స్వామి గుడి అత్యంత ప్రాముఖ్యత గల గుడి అని, ఇక్కడ భక్తులు ఇచ్చిన తలనీలాలు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అక్కడ వారు టోపీలు తదితర ఉత్పత్తులు తయారీకి ఉపయోగిస్తున్నారు అని, మనం స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని యూనిట్లు స్థాపించాలి అని సూచించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకారం అందిస్తున్నారని మరింతగా రుణాలు అందించడంలో ప్రైవేట్ బ్యాంకులు ముందుకు రావాలని కోరారు. ఎల్డిఎం ఆర్ సుభాష్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్, లీడ్ బ్యాంక్ ఆర్. ఏం రాంప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ద్వారా 97 కోట్లు రుణ వితరణ చేశారని, తదుపరి ఎస్బిఐ, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంకు తదితర నేషనలైజెడ్ బ్యాంకులు సహకారం బాగుందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా కింద మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు, ముద్ర రుణాలు, ఎంఎస్ఎం ఈ యూనిట్ల, అగ్రీ, పాడి పశువుల, ఫిష్ ఆంధ్ర యూనిట్లు తదితర పథకాల యూనిట్ల స్థాపనకు లోన్లు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయని, మహిళలు మంచి యూనిట్లు స్థాపన చేయాలని కోరారు. బ్యాంకర్లు అన్ని విధాలా లోన్లు వార్షిక రుణ ప్రణాళిక మేరకు సకాలంలో మంజూరు గ్రౌడ్డింగ్ చేయాలని సూచించారు.అనంతరం 521 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్, ఎంపీ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. అలాగే సప్తగిరి గ్రామీణ బ్యాంకు వారు మంజూరు చేసిన ఫోర్ వీలర్ వాహనాన్ని లబ్ధిదారుడికి అందచేశారు.సమావేశ ప్రారంభానికి ముందు పథక సంచాలకులు డిఆర్‌డిఎ, మెప్మా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మహిళా సంఘ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ గౌరీ శంకర్, ఆర్ఎం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ జయకుమార్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ యాసిన్ బాషా, తదితర బ్యాంకర్లు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుంచి మంత్రి పర్యటన




సోమల, సెప్టెంబర్ 27, మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గంలో నేడు, రేపు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పర్యటిస్తున్నట్లు ఎంపీపీలు భాస్కర్ రెడ్డి, ఈశ్వరయ్య బుదవారం తెలిపారు.గురువారం పుంగనూరు మండలం సింగిరి గుంటలో ఉదయం 9 గంటల కు ప్రారంభమై ఇటుక నెల్లూ రులో ముగుస్తుంది. శుక్రవారం సోమల మండలంలో గురికానివారి పల్లెలో ప్రారంభమై వల్లిగట్లలో ముగుస్తుంది. ఈ సందర్భంగా నిర్మాణాలు పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయాలు, రైతు రైతు భరోసా కేంద్రాలు, వాటర్ ప్లాంట్లు, హెల్త్ సెంటర్లు, ప్రారంభోత్సవాలు చేస్తారనివారు తెలియజేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కుప్పంలో తెలుగు తమ్ముళ్లు అర్ధనగ్న ప్రదర్శన



కుప్పం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కుప్పంలో టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో టిడిపి శ్రేణులు ప్రతినిత్యం వివిధ మార్గాల్లో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు. కాగా బుధవారం టిడిపి శ్రేణులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నినాదాలతో హోరెత్తించారు. రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని టిడిపి నేతలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు కుప్పంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్టు అక్రమం అంటూ తెలుగు ప్రజలతోపాటు దేశ విదేశాల సైతం ప్రజలు రోడ్లమీదకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని వారు తెలిపారు.

## మునిసిపాలిటీలో చెత్త కుండీల ఏర్పాటు



కుప్పం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి 19వ వార్డులో చెత్త సేకరణ కోసం చెత్త కుండీలను ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి పెద్దగా స్పందన రాకపోవడంతో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త పడేస్తుండడంతో వీధుల్లో చెత్త సేకరణ కోసం చెత్తకుండీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి వీధిలోను ఒకటి రెండు చోట్ల చెత్తకుండీలను ఏర్పాటు చేస్తున్నారు. రోడ్ల పక్కన ఇష్టారాజ్యం చెత్త పడేయకుండా ప్రజలు తమ ఇళ్ల నుండి చెత్తను తీసుకొచ్చి చెత్త కుండీల్లో మాత్రమే వేయాలని 19వ వార్డ్ కౌన్సిలర్ దాము విజ్ఞప్తి చేశారు.

## రేపు తిరుమలలో అనంత పద్మనాభ వ్రతం



తిరుమల,సెప్టెంబర్ 27, మనం న్యూస్ : తిరుమలలో సెప్టెంబరు 28వ తేదీన అనంత పద్మనాభ వ్రతాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీభూవరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామివారి పుష్కరిణిలో అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు. కాగా అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంతపద్మనాభస్వామివారి అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిదంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వస్తారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, ఆలయ అర్చకులు పాల్గొంటారు.

## వ్యాధుల నివారణ తగ్గించాం

- తగ్గువారి పల్లి సర్పంచ్ వాణి ప్రియ



బంగారుపాలెం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లె మేజర్ పంచాయతీ నందు గత నెలకు ముందు కురిసిన వర్షాలకు కాలువల్లో మురికి నీరు రావడంతో, కొంతమేర ప్రజలు దగ్గ జ్వరం వ్యాధులతో బాధపడినట్లు సర్పంచ్ వానిప్రియ తెలిపారు. తదనంతరం వ్యాధులు నివారించడానికి కాలువలను ఫాగింగ్ చేయించిన తర్వాత ఎటువంటి వ్యాధులు రాకుండా దూరమయ్యాయని ఆమె బుధవారం తెలిపారు. గత నెల క్రితం కూడా చిత్తూరు డిఎంహెచ్ఓ ఆఫీస్ నుంచి డాక్టర్లు, తగువారిపల్లె సచివాలయం నుంచి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తగ్గ వారి పల్లెలో పూర్తి సర్వే చేసి ప్రజలు ఎటువంటి రోగాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు సచివాలయ ఏఎన్ఎం రోజా రమణి తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న రీత్యా ముందు జాగ్రత్తగా కాలువలను శుభ్రం చేయించి ఫాగింగ్ చేసి తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు సర్పంచ్ వాణి ప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణిప్రియ, ఎంఎల్ హెచ్పి దిలీప్, సచివాలయ ఏఎన్ఎం రోజా రమణి, ఆశా వర్కర్లు భువన, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు

## ఆర్కే మోడల్‌ను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారులు




బంగారుపాళ్యం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని సరోజిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను బుధవారం మండల విద్యా శాఖాధికారులు పి నాగేశ్వర రావు 1. యస్ రమేష్ బాబు 2. సందర్శించి పాఠశాలలో విద్యా సామర్థ్యాలు, విద్యార్థుల నమోదు, అటెండెన్స్ అప్‌ల వినియోగము, పాఠశాల విద్యార్థుల కొరకు బస్సుల వినియోగము విషయాలను పరిశీలించడం జరిగినట్లు మండల ఎంఈఓ లు తెలిపారు.వీరి పరిశీలనలో సదరు పాఠశాల వారు చిత్తూరు ఆర్. కే. మోడల్ పాఠశాల పేరుతో ఉన్న బస్సులను వినియోగి స్తున్న ట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు .ఈ విషయమై వెం టనే పదిహేను రోజుల లోపు చిత్తూరు ఆర్. కే. మోడల్ పాఠశాల పేరుతో ఉన్న బస్సులను నిలిపి వేసి సరోజిని పాఠశాల పేరుతో బస్సులను వినియోగించునట్లు ఆదేశించడం జరిగినది. బ స్సులో నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బస్సుల కండిషన్ ను ప్రతిరోజు చెక్ చేయాలని డ్రైవర్లను తగు జాగ్రత్తతో ప్రమాదం జరగకుండా బస్సులు నడ పడాలని సూచించారు. పై సంఘటనపై తగు సంజాయిషీ రాత పూర్వకంగా విద్యా శాఖాధికారులకు ఆర్కే మోడల్ యాజమాన్యాన్ని కోరినట్లు మండల ఎంఈఓలు పి. నాగేశ్వరరావు, ఎస్. రమేష్ తెలిపారు.



## శ్రీసిటీలో నిమ్రానా స్టీల్స్ నూతన పరిశ్రమ ప్రారంభం

- ఏసీ, ఆటోమొబైల్ తయారీ రంగాలకు స్టీల్ ఉపకరణాల ఉత్పత్తి

శ్రీసిటీ, సెప్టెంబర్ 27, మనం న్యూస్: టోక్యోకు చెందిన నిప్పాన్ స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌టిసి) అనుబంధ సంస్థ నిమ్రానా స్టీల్ సర్వీస్ సెంటర్ ఇండియా (ఎన్ఎస్ఎస్ఐ) తన అత్యాధునిక నూతన పరిశ్రమను బుధవారం శ్రీసిటీలో ప్రారంభించింది. ఏసీలు, ఆటోమొబైల్ తయారీ రంగాలకు అవసరమైన వేడి నిరోధక స్టీల్ ప్రెస్ పారట్స్ మరియు కాయిల్స్ ఇందులో ఉత్పత్తి చేస్తారు. వేడుకగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మసయుకి టాగా ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఎన్ఎస్‌టిసి ప్రెసిడెంట్ షినిచి నకమురా, డైకిన్ వైస్ మేనేజింగ్ డైరెక్టర్ షోగో ఆండో, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) డైరెక్టర్ జనరల్ కౌరు షిరైషి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఎన్ఎస్ఎస్ఐ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఇటో పాల్గొన్నారు. అతిదులంతా లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి పరిశ్రమను ప్రారంభించారు.శ్రీసిటీలో అనేక జపనీస్ కంపెనీల స్థాపన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన మసయుకి టాగా, విదేశీ ప్రతినిధులకు ప్రత్యేకించి జపాన్ దేశీయులకు శ్రీసిటీ అత్యంత సురక్షిత ప్రాంతంగా పేర్కొన్నారు. అద్భుత సహకారం అందిస్తున్న డా. రవీంద్ర సన్నారెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సరఫరా గొలుసును బలోపేతం చేయడం ద్వారా భారత్ మార్కెట్ డిమాండ్ను చీూా సమర్థవంతంగా తీరుస్తుందని ఆయన అన్నారు. ఎన్ఎస్ఎస్ఐ బృందానికి అభినందనలు తెలిపిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆటోమొబైల్, ఎయిర్ కండీషనర్ల తయారీ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలున్న శ్రీసిటీలో, ఆ రంగాలకు మద్దతిచ్చే మరో కంపెనీ ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. నిమ్రానా స్టీల్స్ ఉనికి శ్రీసిటీలో వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ ను మరింత పెంపొందిస్తుందని పేర్కొంటూ, పలు ప్రముఖ కంపెనీలు, వాటి సరఫరా గొలుసు కంపెనీల ఉనికితో, 2026 నాటికి దేశంలో 50% కంటే ఎక్కువ ఏసీల ఉత్పత్తి శ్రీసిటీ నుండి ఉండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.శ్రీసిటీ డిటిజెడ్‌లో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్లు పెట్టుబడితో త్వరితగతిన తొమ్మిది నెలల వ్యవధిలో ఈ ప్లాంట్ నిర్మాణం జరిగింది. ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 84 వేల మెట్రిక్ టన్నులు. ఈ ప్లాంట్ లో 200 మందికి పైగా ఉపాధి లభిస్తుంది. శ్రీసిటీలోని డైకిన్, ఇతర ప్రధాన పరిశ్రమలు, మరియు ఆటోమొబైల్ పరిశ్రమలకు స్టీల్ ఉపకరణాలు సరఫరా చేస్తుంది.





## ప్రకృతి వ్యవసాయంపై ఆదర్శ మండల ఐసిపిఆర్, విఓఏలకు శిక్షణ

శాంతిపురం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా పాజెక్ట్ మేనేజర్ వాసు మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయం అంటే మన పూర్వీకులు చేస్తున్న విధానంలో పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడకుండా పోలంలో నవధాన్యాలు చల్లుకొని భూసారం పెంచుకొంటూ కర్చు తగ్గించుకుంటూ వ్యవసాయం చేయడం ద్వారా భూమిని ఆరోగ్యం గా ఉంచడంతో పాటు మన ఆరోగ్యం కూడా కాపాడు కోవచ్చు అన్నారు. అదే విధంగా రాష్ట్ర సీనియర్ కన్సెల్టెంట్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయం చేయడానికి వెలుగు సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి పని చేయాలని ప్రతి సంఘ సభ్యరాలు తనకు వున్న పొలాలలో ఇంటి ఆవరణంలో పెరటి తోటలో కూరగాయల పంటలు ప్రకృతి వ్యవసాయం చేసుకొని 365 రోజుల ఆదాయం పొందుతూ మరియు ఆరోగ్యాలను కాపాడుకోంటూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. వెలుగు ఎపియం గ్రీటా మాట్లాడుతూ శాంతిపురం మండలం ప్రకృతి వ్యవసాయం కు మెడల్ మండలం ఎంపిక కావడం వల్ల వెలుగు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి పనిచేసి ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలను వచ్చేలా ప్రతి ఒక్కరు వారి యొక్క కర్తవ్యాలను నిర్వహించాలని తద్వారా శాంతిపురం మండలం మోడల్ మండలంగా ఎంపికై నందున మంచి గుర్తింపును వచ్చేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంచారమ్మ షఫీ, వెంకటేష్, చంద్రు రాజేశ్వరి, నాగరాజు రెడ్డి, నాగ రమేష్, జయసుధా తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ పాలన అందేలా చూడాలని ధర్మ దేవతకు పుష్పార్చన



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : నిరాధారమైన ఆరోపణలతో చెరసాలలో బందీ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు న్యాయం దక్కేలా చూడమని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలో న్యాయ దేవతకు పుష్పార్చ న చేసి, ధర్మాన్ని కాపాడమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్మ పాలన జరి గేలా చూడమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒంటి కాలిపై నిలబడి సా మూహిక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జీ. దశరధాచారిమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి రాజ్యాంగ వ్యవస్థలుని స్తేజంగా ఉంటున్నాయని, నీతి - ధర్మం - న్యాయం అనేవి అక్రమార్కుల చేతుల్లో బందీ అయినాయని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్మాన్ని కాపాడ టానికి న్యాయ దేవత కళ్ళు తెరవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొ న్నారు. తమ రాజకీయ ప్రత్యర్థులను ప్రతీ చిన్న సంఘటనకు తీవ్రమైన నేరాలుగా చిత్రీకరించి, అత్యాచారం, హత్యాయత్నం, మాదకద్రవ్యాల కేసులలో తెలుగుదేశం పార్టీ వారిని ఇరికిస్తున్న వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటి కాలిపై నిలబడి న్యాయ దేవతను ప్రార్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం. సుబ్బయ్య, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ,శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి,వాణిజ్య విభాగం మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాకచర్ల గుర్రప్ప శెట్టి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, మాజీ డైరెక్టర్ షేక్ ఖాదర్ బాషా, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు డిల్లీ బాబు, యం.యస్. రెడ్డి, భాస్కర్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, రామచంద్రయ్య, మల్లి నాయుడు, సునీల్, అయ్యప్ప, దారా పాండు, తదితరులు పాల్గొన్నారు.

# 20 ఎర్రచందనం దుంగలతో ఐదుగురు అరెస్టు





## ఒక కారు, మూడు మోటారు సైకిళ్లు స్వాధీనం

తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా సుండుపల్లి వద్ద పింఛా డ్యాంకు సమీపంలో ఎర్రచందనం దుంగలను కారులో లోడ్ చేస్తున్న 5గురిని అరెస్టు చేసి, వారి నుంచి 20 ఎర్రచంద నం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. దుంగలు ఎక్కిస్తున్న కారును, మరో మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ జి. చెంచుబాబు అధ్వర్యంలో రిజర్వు ఇనస్పెక్టర్ కే.సురేశ్ కుమార్ రెడ్డికి చెం దిన ఆర్ఎస్ఐ విశ్వనాథ్ టీమ్ తిరుపతి కార్యాలయం నుంచి బయలుదే రింది. వీరు అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్, జిల్లేళ్ల మంద అటవీ పరిధిలోని పింఛా డ్యాం వద్ద కూంబింగ్ చేస్తుండగా, మంగళవారం ఒక కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుమట్టి పరిశీలించగా కారులో 10, కారు సమీపంలో మరో 10 ఎర్ర చందనం దుంగలు లభించాయి. కారులో లోడ్ చేస్తున్న తమిళనాడు తి రువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన బాలు (36), సీ. కృష్ణన్ (30), వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన ప్రభు శంకరన్ (29), ప్ర భు జయరామన్ (33), ఎస్. అరుల్ (20)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 20ఎర్రచందనం దుంగలతో పాటు, కారు, మూడు మోటారు సై కిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం దుంగలను ఎఫ్ఆర్ఒ ఏ. ప్రేమ ధృవీకరించారు. టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ ఎస్ఐ మోహన్ నా యక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీటి విలువరూ. కో టి వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని కర్నూల్ రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించి, రివా ర్డులు ప్రకటించారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తులసి నాథ్



కుప్పం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ చిత్తూ రు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుప్పం కు చెందిన ఎన్ఎస్ తులసినాథ్‌ను ని యమిస్తూ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. బి జెపి చిత్తూరు జిల్లా నూతన కమిటీకి సంబంధించి ఆరుగురుని ఉపాధ్యక్షులు గాను నలుగురిని జిల్లా ప్రధాన కార్య దర్శులుగా ఎంపిక చేశారు. ఇందులో కుప్పం బిజెపి సీనియర్ నేత ఎంఎస్ తులసి నాథ్ ను జిల్లా ప్రధా న కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో మరో మరో అవకా శం కల్పించడం పట్ల తులసి నాథ్ రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ క్యాడర్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ హోటల్ మేనేజర్‌గా అవార్డు అందుకున్న హరిప్రసాద్ రెడ్డి




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27, మనం న్యూస్: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బండి శ్రీహరిప్రసాద్ రెడ్డి ఉత్తమ హరిత హోటల్ మేనేజర్ గా అవార్డు ను అందుకున్నారు.శ్రీకాళహస్తిలో ఏపి టూరిజం వద్ద హరిత హోటల్ ను సమర్ధ వంతంగా నడుపుతున్నందుకు ఈ అవార్డును అయన అందుకున్నారు.విజయవాడ తుమ్మల పల్లి కళా వేదికలో పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా చేతుల మీదుగా అయన అవార్డును అందుకున్నారు.

## గ్రహణ మొర్రి స్క్రీనింగ్ క్యాంపుకు విశేష స్పందన



మదనపల్లి, సెప్టెంబర్ 27, మనం న్యూస్: మదనపల్లెలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుధవారం నిర్వహించిన గ్రహణ మొర్రి స్క్రీనింగ్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. బెంగళూరుకు చెందిన కిండర్ ఉమెన్స్ హాస్పిటల్ వైద్యులు, వారి బృందం సభ్యులు పిల్లలకు గ్రహణ మొర్రి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 16 మందికి గ్రహణ మొర్రి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. కాగా బాధితులకు ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆకాష్, నాగేంద్ర ప్రసాద్, వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం కళాకారుడు పూరి ఆర్ట్స్‌కు అభినందించిన షారుక్




కుప్పం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : బాలీవుడ్ స్టార్, కింగ్ ఖా న్ షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నటించిన షారుక్ ఖాన్, విజయసేతుపతి, మ్యూజిక్ అందించిన అనిరుద్‌తో పాటు దర్శకత్వం వహించిన అట్లి 3 డి చిత్రాలను కుప్పంకు చెందిన పూరి ఆరట్స్ పురుషోత్తం వేశారు. ఈ సందర్భంగా పూరి ఆరట్స్ మాట్లాడుతూ. షారుక్ ఖాన్ జవాన్ సినిమాలో నటించిన సందర్భంగా తను 3డి చిత్రా న్ని వేసి ట్విట్టర్లో పెట్టడం జరిగిందని. ఈ చిత్రాన్ని చూసిన షారుక్ ట్విట్టర్ ద్వారా తనను అభినందిం చడంతో తన చిత్రాలు బాలీవుడ్ వరకు చేరుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం సోషియల్ మీడియాలో వైరల్ గా మారింది.

## చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు

- **2022-2023సంకి చివరి తేదీ ఈనెల 30**
- **కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుకుమార్**

చంద్రగిరి, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : చంద్రగిరి సమీపంలో అగరాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2022--2023సం'కి పాలిసెట్ కౌన్సిలింగ్ ద్వారా అర్హులైన విద్యార్థులు ఈనెల 30వ తేదీ అని కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మెస్ డాక్టర్ సుకుమార్ బుధవారం వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఈఈఈ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఈసీఈ ఆసక్తి కలిగిన విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలు కొరకు 9502601571, 8019729162 మొబైల్ నెంబర్లకు సంబంధించాలని వెల్లడించారు.

## శ్రీకాళహస్తి జనసేన పార్టీలో చేరికలు




శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి శ్రీకాళహస్తి పట్టణం తొమ్మిదవ వార్డు, పి.వి. స్ట్రీట్ నుండి తోటకారి అరుణ్ నేతృత్వంలో 50 మంది యువకులు, మహిళలుబుధవారం జనసేన పార్టీలో చేరారు. పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, పేట చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి వినుత స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి జనసేన కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి పట్టణం నుండి జనసేన పార్టీ కి మద్దతుగా వచ్చిందుకు వారిని అభినందిస్తూ, పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలని, కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ లో తగిన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ప్రజలకి బరోసా ఇవ్వాలని కోరారు. కొత్తగా చేరిన వారిలో సారిక, లక్ష్మి, లావణ్య, జయంత్, గణేష్, మనోజ్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివ కుమార్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, నాయకులు గురవయ్య, ఉదయ్ కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జిలకు సీపీఐ నిరసన




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 27, మనం న్యూస్: వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్ డి ఓ. కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోబుధవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటియుసి కాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణిలు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అంటూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకొన్నారని ద్వాజామెత్తారు.పేదలపై పెనుబారాలు మోపుతున్నారని ముఖ్యంగా విద్యుత్తు రంగంలో 2013 సంవత్సరం నుండి వాడుకున్న కరెంటుకు రకరకాల పేర్లతో చార్జీలను వేస్తున్నారని. సర్దుబాటు చార్జీలని. అదనపు చార్జీలు అని వినియోగ ఛార్జీలని. వాడుకున్న కరెంటు కంటే ఈ అదనపు బాధలే తడిసి మోపిడౌవుతున్నాయని పేదలు గగ్గోలు పెడుతున్న ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు అని వారు విమర్శించారు కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శిలు. మించాల శివ రొట్ట గోపి శ్రీనివాసులు బొడి రెడ్డి మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. కత్తి రవి, పార్టీ నాయకులుకత్తి ధర్మయ్య .వి కార్తీక్. బి రజాక్ .గోవిందు. ఏఐవైఎఫ్ .నాయకులు భాను.తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో సిఎస్ఐ సంస్థ 76వ వేడుకలు



మంత్రాలయం, సెప్టెంబర్ 27,మనంన్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని సిఎస్ఐ సంస్థ 76వ వసంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెవరెండ్ పాస్టర్ హెచ్ .వేదనాయకం బాబు ఆధ్వర్యంలో సిఎస్ఐ చర్చి నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా బస్టాండ్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1956 లో సిఎస్ఐ సంస్థలో చేరామని అంతకుముం దు టీవీఎం (తెలుగు విలేజ్ మిస్) సంస్థగా ఉండేదని, 1956 సంవత్సరాల తర్వాత సిఎస్ఐ సంస్థలో టీవియం సంస్థ ను విలీనం చేశారన్నారు.. ప్రస్తుతం సిఎస్ఐ సంస్థ ను బిషప్ తండ్రి ఐజక్ వరప్రసాద్ చేతులు మీదుగా సేవలు కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం పాస్టర్ ఫిన్ని పురుషోత్తం బాబు, మంత్రాలయం సంఘ పెద్దలు యోబు, దేవదాసు,ప్రభుదాసు, కయ్యాన్, సుందర రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతో నేను..

- కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసిన కేఈ శ్యాం కుమార్



పత్తికొండ, సెప్టెంబర్ 27 మనం న్యూస్ : బాబుతో నేను అనే కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుదవారం పత్తికొండ పట్టణంలో ఒకటి,రెండు వార్డులలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాం కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్కిల్ డెవలప్మెంట్‌లో ఆరోపణలు వాస్తవాలు ఏంటి అని కరపత్రాలు పంపిణీ చేస్తూ బాబు అక్రమ అరెస్టును గురించి వారికి తెలియజే స్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్ర మంలో టిడిపి ముఖ్యనాయకులు, యూనిట్, బూత్ ఇన్ చార్జులు, వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అటల్ టీంకరింగ్ ఫెస్ట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గోనెగండ్ల సెప్టెంబర్ 27 (మనం న్యూస్) : గోనెగండ్ల మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో బుధవారం నాడు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ యొక్క టింకర్ ఫెస్ట్ నిర్వహించామని ప్రిన్సిపాల్ షాహీన పర్వీన్ అన్నారు. ఇందులో విద్యార్థులు వివిధ వినూత్న నమూనాలను ప్రదర్శించారు. ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్ఆటోమేటిక్ స్కూల్ బెల్ స్మార్ట్ స్టడీ ల్యాంప్ ఒత్తిడి నుండి విద్యుత్ తరంగాలు తయారీ స్పీడ్బ్రేకర్ ఇండికేటర్ చంద్రయాన్ 3 మోడల్ డిజిటల్ లాకర్ కవచ్ టెక్నాలజీ సోలార్ స్మార్ట్ ఫ్యాన్ డిజిటల్ రేషన్ సిస్టం వంటి నమూనాలను తయారు చేసి తమ ప్రతిభను చూపించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అజయ్ కుమార్ డాక్టర్ ఎలక్ట్రానిక్స్ సుభాష్ డాక్టర్ చంద్ర నాయుడు మండల విద్యాధికారి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఫెస్ట్ లోప్రధమ బహుమతి కవచ్ టెక్నాలజీ ప్రాజెక్ట్ చేసిన 7వ తరగతి విద్యార్థులు హుజైఫా ఫర్హాన్ ఎం?ఫర్హాన్ మరియు 6 వ తరగతి విద్యార్థులు శ్రీకర్ బాబు సమీ అహ్మద్ ముని కిరణ్‌లు గెలుచుకోగా రెండవ బహుమతి డిజిటల్ లాకర్ లో ఏడవ తరగతి విద్యార్థులు ముజాహిద్ భాష భాస్కర్ మరియు ఆరవ తరగతి విద్యార్థులు షాషావలి బాబా ఫరీద్ జిషాన్ అహ్మద్. మూడవ బహుమతి ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్ ప్రాజెక్టు లో 9వ తరగతి విద్యార్థులు పార్వతి హరిత విజయలక్ష్మి ఏడవ తరగతి మంజుల మరియు 8వ తరగతి వర్షాలు గెలుచుకుని తమ ప్రతిభను కనబరిచారు.

## తిరుమల అశ్విని ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

తిరుమల,సెప్టెంబర్ 27, మనం న్యూస్: సెప్టెంబరు 29న తిరుమల అశ్విని ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమ కుమారి తెలి పారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దాతలు శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్య రక్తదానం చేయవచ్చునని ఆమె చెప్పారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో జడ్పీ చైర్మన్



కాణిపాకం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్ర సాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈ కా ర్యక్రమంలో దేవస్థానం ఈ. వో వెంకటేశు, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఉభయదా రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో వినాయక లడ్డు వేలం

- వేలం పాటలో లడ్డును దక్కించుకున్న కళ్యాణ్ ఫౌండేషన్ అధ్యక్షుడు



శాంతిపురం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: శాంతిపురం మండలంలోని చిన్నారిదొడ్డి పంచాయతి కొత్తపేట గ్రామంలో వినాయక నిమర్జనం నిన్న రాత్రి 10 గంటలకి జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ దేవుడికి పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం జరిగిన వినాయక లడ్డు వేలం పాటలో పాల్గొ ని లడ్డును 10 వేలు రూపాయిలకి దక్కించుకున్నారు.ఈ సంద ర్భంగా కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ డా.ఎం. పవన్ క ళ్యాణ్ ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తు లు మరియు యువత పా ల్గొన్నారు.

## దీక్షా శిబిరంలో వినాయకుడి ముందు హోమం

- టిడిపి నాయకులతో జనసేన నాయకులు కలిసి నిరసన దీక్ష



తిరుపతి, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా దీక్షా శిబిరంలో వినాయకుడి ముందు హోమం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులతో జనసేన పార్టీ నాయకులు కలిసి నిరసన దీక్షను చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఉన్న దీక్ష శిబిరంలో 15వ రోజు దీక్షలో భాగంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథంలతో జనసేన పార్టీ నాయకులు కలిసి దీక్షలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వూకా విజయ్ కుమార్, ఆర్ సి మునికృష్ణ, నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, మహేష్ యాదవ్, బుల్లెట్ రమణ , మహిళలు పాల్గొని తమ నేత చంద్రబా బు నాయుడు ఆరోగ్యంగా తిరిగి రావాలని హోమం చేస్తున్నా మని సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటు కొరకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించాలి

• జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

కర్నూలు, సెప్టెంబర్ 27, మనంన్యూస్ : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కొరకు వచ్చిన పారిశ్రామికవేత్తల దరఖాస్తులను సత్వరమే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరి శ్రమల ఏర్పాటు కోసం వివిధ శాఖల అనుమతుల పురోగతిపై సమీక్షించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్షలో భాగంగా, వివిధ శాఖల అనుమతుల కోసం 86 దరఖాస్తులు రాగా 73 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 3 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 10 దరఖాస్తులను కూడా త్వరితగతిన గడువు లోపు ఆమోదించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు కొరకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించేటప్పుడు వాటికి సంబంధించిన





కారణాలను దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వారి ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పేలా దరఖాస్తుదారులకు సరైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తు ల్లోచిన్న చిన్న లోపాలుంటే వాటిని సరిదిద్దే విధంగా దరఖాస్తుదారులకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలని సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్



ప్రోగ్రాంలో భాగంగా 86 టార్గెట్ కాగా అందులో 58 మంజూరయ్యాయని వీటిలో 48 గ్రౌండ్ అయ్యాయని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తెలియజేశారు. ఏఏ బ్యాంకుల్లో దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయో, బ్యాంకుల వారీగా వాటి పూర్తి వివరాలతో సమాచారాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్కు అందజేయాల్సిందిగా కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు. జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్కులో గల ప్లాట్స్‌ను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఏపీఐడిసి డైరెక్టర్ హనుమంత రెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఐఐఎల్ఎ ప్రెసిడెంట్ జిఆర్‌కెరెడ్డి, ఎస్సీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్ర నాథ్, పరిశ్రమల ప్రతినిధులు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం 15వ రోజు రిలే నిరాహారదీక్షలు!



పత్తికొండ సెప్టెంబర్ 27. మనంన్యూస్: చంద్ర బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతుందని చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన అయన క డిగిన ముత్యములా బయటకు వస్తాడని పత్తికొండ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కే.ఈ.శ్యామ్ కుమార్ అన్నారు బుధవారం స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో ఏర్పాటు చేసిన నిరాహారదీక్ష15వరోజుకు చేరుకుంది ఈ సందర్భంగా కేఈ శ్యామ్ కుమార్ మా ట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన చేయడం చేతకాక ప్రతి పక్ష నేత చంద్రబాబుకు ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి సైకో సియం జగన్ కు ఓటమి భయంతో ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందడానికి కక్ష పూరి తంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమ త్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు బాబు గారికి తోడుగా.ఒక్క నియంతపైహా పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలో15 వరోజున రెడ్ల కమ్యూనిటీ నాయకులు రీలే నిరాహారదీక్ష చేపడుతున్న వారికీ సంఘీభా వం కేఈ శ్యాంకుమార్ తెలియ జేసారు దీక్ష లో కూర్చున్నవారు టిడిపి సీనియర్ నాయ కులు సాంబశివారెడ్డి,ప్రమోద్ కుమార్ రెడ్డి, విజయమోహన్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బ్రంహా నంద రెడ్డి, వీరారెడ్డి, వేంకటరెడ్డి, లక్ష్మీరెడ్డి, హనుమంతురెడ్డి,సర్పంచ్ రామిరెడ్డి,పురుషో త్తంరెడ్డి,సుధాకర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, మాణిక్ రెడ్డి, ఎల్ మల్లికార్జునరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెల్దుర్తి మండలం రెడ్ల సీనియర్ నాయకులు శివ శంకరరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సూదేపల్లి మోహనరెడ్డి, బింగిదొడ్డి రఘురామిరెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గోనడం జరిగింది

## ములాఖత్‌లో చంద్రబాబుని కలిసిన కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు బి.టి.నాయుడు



కర్నూలు, సెప్టెంబర్ 27, మనం న్యూస్: సి.ఐ.డి. కేసులో అక్రమంగా అరెస్టు అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న తెలు గుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డుని రాష్ట్ర శాసనమండలి సభ్యులు, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.టి.నాయుడు తెలుగుదేశం ఎర్టీ న్యాయ విభాగం సభ్యులు లక్ష్మీ నారాయణ మధ్యాహ్నం 3.30 నుండి 4.30 గంటల మధ్య రాజమండ్రి సెంట్రల్ జైలు నందు ము లాకత్ ద్వారా కలువ డము జరిగినది.ఈ సందర్భంగా చంద్రబా బునాయుడుని జైలులో కలిసినపుడు వారికి ఎదురౌతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందనీ, వారికున్న ధైర్య ము అవగింజంతకూడా తగ్గ లేదనీ, ఏ తప్పు చేయనందువల్లనే అక్క డ ప్రశాంతంగా ఉన్నట్లు తెలి పారనీ, అలాగే నారా చంద్రబా బునా యుడు కర్నూలు జిల్లాలో పరిస్థి తులను గురించి, పార్టీ నాయకులు, క్యాడర్ పడుతున్న ఇబ్బం దులను గురించి బి.టి. నాయుడును అడిగి తెలుసుకున్నారనీ వివరించారు. ఎవరు కూడా ఆందోళన పడవద్దనీ పలు అంశాలు కోర్టు పరిధిలో ఉన్నందున వాటి గురించి మాట్లాడ టం కుదరదనీ, కొన్ని రోజులు ఇబ్బందులు పడాల్సి ఉంటుందనీ, ఏ తప్పు చేయలేదు కాబట్టి చివరికి న్యాయం - ధర్మం గెలుస్తుందనీ ఆయన తెలియజేసినట్లు వివరించారు.

## మానవతా విలువలు కాపాడడం ప్రతి భారతీయుడి కర్తవ్యం

• ఓర్వకల్లులో ఘనంగా మేరీ మిట్టి మేరా దేశ్




ఓర్వకల్లు, సెప్టెంబర్ 27, (మనం న్యూస్) : సమాజంలో మానవతా విలువలు కాపాడడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని, దీనిని అందరూ అనుసరించాలని జడ్పిటిసి సభ్యుడు రంగనాథ్ గౌడ్, ఎంఈఓ ఓంకార్ యాదవ్ అన్నారు. బుధవారం ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్ లో హెచ్ఎం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆజాదీకా అమత మెత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరీ మిట్టి మేరా దేశ్(నా మట్టి-నా దేశం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి, ఎంఈఓ లతోపాటు పాఠశాల చైర్మన్ మద్దిలేటి, గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల గురించి తమ సందేశాలను విద్యార్థులకు వినిపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తుల గురించి నేటి తరం వారికి అవగాహన కల్పించేందుకే మేరీ మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ ప్రతిష్టతను కాపాడాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సేకరించిన పవిత్ర మట్టి కలశం, స్వాతంత్రోద్యమ నాయకుల చిత్రపటాలు, జాతీయ పతాకాలను చేత పట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఎమ్మార్సి కార్యాలయం వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మట్టి కలశాన్ని ఎంఈఓకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, హరిప్రసాద్ బాబు, శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో విద్వైత గోష్టి



మంత్రాలయం, సెప్టెంబర్ 27, (మనం న్యూస్): చాతుర్మాస్య దీక్ష ముగింపు సందర్భంగా, బుధవారం మంత్రాలయం శ్రీ. రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు, కుందాపూర్, వ్యాసరాజ్ మఠం పీఠాధిపతి శ్రీ. లక్ష్మీంద్ర తీర్థులు విద్వైత గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయ పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం వ్యాసరాజ మఠం పీఠాధిపతి లక్ష్మీంద్ర తీర్థులకు, మంత్రాలయం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు చాతుర్మాస్య దీక్ష కానుకగా రూ. 5 లక్షలు, అబ్బూరు మఠం అభివద్ధికి అదనంగా రూ. 11.5 లక్షలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పండిత కేసరి, మెపాధ్యాయ శ్రీ. రాజా ఎస్ గిరి ఆచార్యులు, మఠం పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు ఉచిత మెడికల్ క్యాంప్

• సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె జయమ్మ

కర్నూలు, సెప్టెంబర్ 27, మనం న్యూస్: కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని డిపిఆర్ఓ కార్యాలయం ఆవరణంలో ప్రపంచ హదయ దినోత్సవం సందర్భంగా కర్నూలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 29 వ తేదీన జర్నలిస్ట్ లకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.మెడికల్ క్యాంప్‌లో బిపి, షుగర్, ఈసీజీ , 2డి - ఈకో పరీక్షలను ఉచితంగా చేయడం తో పాటు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు, కార్డియాలజిస్టు నాగేంద్ర ప్రసాద్ కన్సల్టేషన్ ఉచితంగా అందిస్తారని, ఈ అవకాశాన్ని జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె తెలిపారు.

## తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి : ఐఏఎల్ డిమాండ్



పత్తికొండ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : న్యాయవాదుల రక్షణ చట్టంను తక్షణమే అమలు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎన్. కష్ణయ్య,బి. రంగస్వామి,సీనియర్ న్యాయవాది ఏ.సత్యనారాయణ,ఐఏఎల్.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.సురేంద్ర కుమార్‌లు డిమాండ్ చేశారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఎఎల్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా పత్తికొండలో స్థానిక బార్ అసోసియేషన్ మరియు స్థానిక ఐఎఎల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక న్యాయస్థానం కాంపౌండ్ ఆవరణంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం న్యాయవాదులను ఉద్దేశించి స్థానిక బార్ అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. కష్ణయ్య, బి.రంగ స్వామి, సీనియర్ న్యాయవాది ఏ. సత్యనారాయణ, ఐ.ఏ.ఎల్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.సురేంద్ర కుమార్‌లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని న్యాయ వాదులకు రక్షణ చట్టం లేని కారణంగా దేశ వ్యాప్తంగా నిత్యం న్యాయవాదులపైన దాడులు జరుగుతున్నాయని,కొన్ని ప్రాంతాల్లో కిడ్నాప్లు చేసి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.35 సంవత్సరాలు దాటిన న్యా యవాదులు దేశవ్యాప్తంగా లక్షల మంది ఉ న్నారని,వారికి వెల్ఫేర్ ఫండ్ అవకాశం లేకుండా పోయిందని వారందరికీ అవకాశం క ల్పించాలని,మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు చాలాకాలంగా డెత్ బెనిఫిట్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. మృతి చెందిన న్యాయవాదులకు10 లక్షల నుండి 12 లక్షలకు పెంచాలని, ప్రస్తుతం ఇస్తున్నటు వంటిలా నేస్తం పథకాన్ని ప్రతినెల అమలు చేయాలని, దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నందువలన కక్ష దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఖాళీగా ఉన్నటువంటి న్యాయమూర్తుల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.అర్హులైన ప్రతి న్యాయవాదికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని,పెండింగ్‌లో ఉన్నటువంటి 75 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని దేశవ్యాప్తంగా న్యాయమూర్తులు ఉండడానికి సరైనటువంటి వసతి గహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని నూతన వసతి గహాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీని యర్, జూనియర్ న్యాయవాదులు హెచ్ కె.లక్మన్న,ఎం.మల్లి కారుజున, బి.రమేష్ బాబు, డి.బాల బాషా, సుధ కృష్ణ, రవి ప్రకాష్, జతంగి రాజు, మధుబాబు, బి టి. నాగలక్ష్మయ్య, పంప పాతి, డి. వెంకటేశ్వర్లు,కె. నర సింహులు, కబీర్ దాస్, వీరేశ్, ఎల్. నెట్టే కల్లు, పి.వాసు దేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం


• యుటిఎఫ్ 50సం,,ల స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయండి:యుటిఎఫ్



గోనెగండ్ల, సెప్టెంబర్ 27, (మనం న్యూస్) : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకొనేందుకు యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాటుప డాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యస్.నరసింహులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలకు సంబందించిన పోస్టర్లను ఎంఈఓ: నీలకంఠ, కాంప్లెక్స్ చైర్మన్ పి.భతకన్న గార్ల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.పోస్టర్ ఆవిష్కరణ అనంతరం వెంకటరమణ,నాగేశ్వరరావు గార్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా,ఉపాధ్యాయుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఏర్పాటై 49 వసంతాలను పూర్తి చేసుకొని 50వ వడిలోకి ప్రవేశించి, ఉద్యమ మైలురాయిని దాటిందన్నారు.హక్కులు- బాధ్యతలు రెండు నేత్రాలుగా కొనసాగుతున్న యుటిఎఫ్ 50 ఏళ్లలో ఉపాధ్యాయులకు అనేక హక్కులను, రాయితీలను సాధించిపెట్టిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పట్ల,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి సంఘంగా నిలిచిందన్నారు. రీ గ్రూపింగ్ స్కేల్స్‌ను సాధించడంలోనూ, అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయించడంలోనూ, బదిలీలలో కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడంలోనూ, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం విధానాన్ని సాధించడంలోనూ యుటిఎఫ్ పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు.చెన్నుపాటి లక్ష్మయ్య,అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి వారసులుగా ప్రభుత్వ విద్యా రంగ సంక్షేమంతో పాటు సామాజిక అభివద్ధిలో యుటిఎఫ్ పోషిస్తున్న పాత్ర శోచనీయమన్నారు. ప్రకతి వైపరీత్యాలైన వరదలు,తుఫానులు, భూకంపాలు సంభవించినప్పుడు,కరోనా మహమ్మారి విజంభించినప్పుడు యుటిఎఫ్ చేపట్టిన సహాయ కార్యక్రమాలు ఆదర్శవంతమైనవన్నారు.యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ బాబు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు పాలకుల విధానాల ఫలితంగా కనుమరుగవుతున్నాయన్నారు. పాలకుల వైఖరి వల్ల ప్రభుత్వ విద్యా రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో విద్య పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు అందని ద్రాక్షాలా తయారైందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజిక చైతన్యం కలిగిన యుటిఎఫ్ కార్యకర్తలపై ఉందన్నారు. అక్టోబర్ 1వ తేదీ విజయవాడలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు వేలాదిగా హాజరై ఉపాధ్యాయుల ఐక్యతనుచాటాలన్నారు. ఈకార్యక్రమంలో మండలం నాయకులు వెంకటరమణ, నాగేశ్వరరావు, బాబు, నీలకంఠ, లింగన్న, తిరుమలేష్, రాముడు, లక్ష్మణ్, స్వాములు, శివరాముడు, సాయితేజ, పుష్పరాజ్, మద్దిలేటి, సుంకన్న, షఫీయుల్లా, మారెన్న, స్వర్ణమంజుల, లలిత, రాజేశ్వరి మొదలగువారు పాల్గొన్నారు.

## వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేశాం

• జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య




కర్నూలు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : వినియోగదారుల రక్షణ చట్టం మీద విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వినియోగదారుల క్లబ్ ఏర్పాటుకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం మీద విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8,9వ తరగతి చదువుతున్న విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే వినియోగదారుడు రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారుడికి ఎటువంటి హక్కులు ఉంటాయనే అవగాహన విద్యార్థులలో కల్పించడం, ముఖ్యంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణలో తమ పాత్ర గురించి విద్యార్థులకు పరిజ్ఞానం కలిగించడం, స్థానిక అంశాలైన పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, భూసార పరిరక్షణ, రవాణా, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన వంటి విషయాల్లో సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంప్రదించే విషయంలో విద్యార్థులను చైతన్యవంతులను చేయడం, పెట్రోల్ బంకుల నందు వినియోగదారుడికి ఉన్న హక్కులు, బాధ్యతలు గురించి తెలియచేయడం, షాపింగ్ కి వెళ్ళినప్పుడు చిన్న వస్తువు కొన్న, పెద్ద వస్తువు కొన్న తప్పనిసరిగా రసీదు ఎందుకు తీసుకోవాలి అనే ప్రాముఖ్యతను తెలియజేయడం. నకిలీ ఉత్పత్తులు, మోసాలు, నాణ్యతాప్రమాణాలు లేని వస్తువుల అమ్మకాలతో వినియోగదారులను మోసం చేసినట్లయితే వినియోగదారుల కోర్టులో ఏ విధంగా ఫిర్యాదు చేసి న్యాయం పొందాలి అనే విషయాన్ని తెలియజేయడం. విత్తనాలు కొనే సమయంలో లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గరే కొనాలనే విషయాన్ని తదితర విషయాలను తెలియజేయడమే వినియోగదారుల క్లబ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారికి ప్రతి ఒక్క అంశం మీద వారికి ఉన్న హక్కులు తెలుసుకుంటారన్నారు.కార్యక్రమంలో డీఈవో రంగారెడ్డి, సివిల్ సప్లైస్ డిఎం షర్మిల, డీఎస్ఓ ఆచార్యులు, డిప్యూటీ డీఈవో హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలకు ఎవరు వ్యతిరేకంగా వెళ్లరాదు

• దళిత సమాఖ్య వంశీ



కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ ధోని ఆల్ ఫ్రైడ్ (ఇంచార్జ్ ఆర్ ఐ) కి అలాగే ఎస్ఐ రమేశ్ రెడ్డికి దళిత సమాఖ్య వంశీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము పాలెం శ్రీనివాస్ చేతుల మీద గా మెమరండం ఇవ్వడం జరిగింది. ప్రతి నెల 30 తేదీన,''సివిల్ రైట్స్ డే సదస్సు'' నిర్వహించాలని కోరడమైనది, ఈ నెల 30-న చింత లాయ పల్లె గ్రామం లో నిర్వహించాలని కోరడమైనది.జస్టిస్ పున్నయ్య జీవో128 ప్రతినెల సివిల్ రైట్స్ డే 30 తేదీ న నిర్వహించి అంటరానితనం పాటించడం నేరమని, మనిషిని మనిషిగా గౌరవించడం నేర్చుకోవాలని, జీవించే హక్కు, రాజ్యాంగం కల్పించిందని, అందరూ సమానమని, ప్రతి మనిషి ఒకే విలువ ఒకే ఓటు అని ప్రజల కు తెలియ చేయాలనిరాజ్యాంగం కల్పించిన హక్కులు కుల, మత, రహితంగా అందరూ సమానమే అందరికీ, సమాన అవకాశం కల్పించించాలని, ఎవరు చట్టమునకు వ్యతిరేకంగా వెళ్లరాదని, ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి సమస్యలు పరిష్కారం చేయండి అని ఉన్నత అధికారులకు పాలకుల దష్టికి తీసుకుపోవటం జరిగింది. కార్యక్రమంలో ఏపీ దళిత సమాఖ్య బనగానపల్లె నియోజకవర్గ ఇంఛార్జ్ సంజీవ కుమార్, బనగాన పల్లె మండల అధ్యక్షులు శ్రీనివాసులు,మరియు దళిత సమాఖ్య కొలిమిగుండ్ల మండల నాయకులు తుడుం నాగేశ్వరయ్య, మేకల శివ రాముడు, కొమ్ము శివరామ్ మద్దిలేటి, సుబ్బయ్య, నరిగి పెద్ద మద్దిలేటీ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను



బేతంచర్ల, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : మండలం పరిదిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య నియోజకవర్గ టిడిపి నాయకులూ గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రతి గ్రామంలో బూత్ కన్వీనర్స్ మరియు టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్ బుక్కాపురం సర్పంచ్ నాగరాజు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మన్న జిల్లా ఎసిసేల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్ మండల కోసం ఎసి సేల్ అధ్యక్షుడు రాముడు రామ్ తిమ్మారెడ్డి అంబాపురం చంద్ర మధుసూదన్ రామద్దయ్య శివ నారాయణ పెద్ద స్వామి వెంకటరాముడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరి వీధి పందుల దొడ్డిగా మార్చారు



దేవనకొండ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : నగరి వీధిలో పీర్ల చావడి అగ్నిగుండంలో భక్తిశ్రద్ధలతో అక్కడ పూజలు చేస్తూ ఉంటారు. అక్కడ పందులు మలవిసర్జన చేస్తూ పగలు రాత్రి తేడా లేకుండా పందుల సంచారం పెరిగిపోయింది. వీధిలో పందులను నివారించేందుకు అధికారులు విఫలమయ్యారు. పందుల కారణంగా అపరిశుభ్రత పెరిగిపోయింది. అధికారులు పరిశుభ్రతకు పెద్దపీట ఇస్తున్నామంటున్నారు తప్ప పందులు విషయంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నారు. పందుల పెంపకందారుల్లో మార్పు రావడం లేదు. దీంతో పట్టణంలోని తదితర ప్రాంతాల్లో పందుల కారణంగా అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. అసలే వర్షాకాలం కావడంతో పంచాయతీ అధికార్లు ఇప్పటి నుంచే పందుల విషయంలో చర్యలు తీసుకోకపోతే రోగాలు ప్రభలే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. పందుల సంచారాన్ని నివారించి పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టాలి. మరోపక్క పందుల పెంపకందార్లతో పంచాయితీ, పోలీస్ అధికార్లు చర్చించి పట్టణ శివారు ప్రాంతాల్లో పందులను పెంచుకునేలా పట్టణంలో సంచరించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు బాబుతో నేను



బేతంచర్ల, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : బేతంచర్ల పట్టణములో చాకలి పేట కాలనీలో బాబుతో నేను అనే కార్యక్రమం టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజలు మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు లోకేష్ గౌడ్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశి కానాల అంజి శ్రీపతి నాగరాజు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానం



దేవనకొండ సెప్టెంబర్ 27, మనం న్యూస్ : దేవనకొండ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం లో పని చేసిన ఈశ్వరయ్య రాంమోహన్ ఉమ బాయిలకి పీ హెచ్ సిలో వారు చేసిన సేవనాలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమమునకు మెడికల్ ఆఫీసర్ విజయ బాస్కర ఆధర్వం లో నిర్వహించడం జరిగినది. ఇందులో ఫాల్గొన్న వక్తలు మెడికల్ ఆఫసర్ కల్యాణ్ మరియు అరుణ జ్యోతి మరియు అ తావుల్లా మరియు పీ హెచ్ సి సూపర్ వైజర్ రంగ స్వామి, శ్రీధర్ హనుమంతమ్మ, పద్మావతి వీరు చేసిన సేవలు గుర్చి కొనియాడారు. ఇందులో పీ హెచ్ సి వైద్య సిబ్బంది ఎయన్ఎం, ఎంయల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటా

- మీ గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు, తాగునీరు అందిస్తా
- చంద్రబాబుకు మద్దతుగా నిలవండి
- టిడిపి ఇన్చార్జ్ తిక్కారెడ్డి

మంత్రాలయం, సెప్టెంబర్, 27, మనంన్యూస్ : ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి మీ గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు త్రాగునీరు అందిస్తానని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో మీ భవిష్యత్తుకు మా గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని జగన్ మోహన్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టించారన్నారు. అలాగే నారా లోకేష్ని, ఆయన సతీమణి భువనేశ్వరిని, కోడలు బ్రాహ్మణిని కూడా అరెస్టు చేస్తామని చెబుతున్నారని అన్నారు. జగన్ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజ





లకు తాగునీరు, సాగునీరు కానీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు గాని, రైతంగానికి గిట్టుబాటు ధరలో అన్నింట్లోనూ వైఫల్యం చెందారన్నారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి వస్తారని ఉద్దేశంతోనే రాజకీయ కక్షతోనే అక్రమ కేసులో పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టించారన్నారు. అంగళ్ళ గ్రామంలో 400 మంది తెలుగుదేశం కార్యకర్తలు ఒక్కని కొట్టారని ఆయనకు దెబ్బలు తగల్లేదని అయినా వాళ్లపైన మర్డర్ కేసులో బనయించారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కుమ్మక్కై తెలుగుదేశం పార్టీ దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. మేము అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలకు 15వేల రూపాయలు, 18 సంవత్సరాల ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ మతి కింద 3000, రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమందు ఎంతమంది పిల్లలు చదువుకుంటే ఎంత మందికి 15000 రూపాయలు వేస్తానన్నా, అధికారంలోకి వచ్చాక మాట తప్పరన్నారు. హనుమంతు సర్పంచిగా ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడు బాలనాగరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీ గ్రామానికి



రూ.12 కోట్లతో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించాన్ని, దానిని నాలుగు సంవత్సరాల నుంచి పూర్తి మీరు నన్ను నమ్మండి మీ ప్రక్క గ్రామమైన సూగురు, బూదురుకు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగునీరు త్రాగునీరు ఎలా అందించాను అదేవిధంగా మీ గ్రామానికి కూడా లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి సాగు త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి తిక్కా రెడ్డికి ఓటు వేయొద్దండని చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు రావని చెప్పారని అన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చాక ఆయన బంగారు పాదాలను చిలకలడోణ గ్రామంలో పెట్టించి బటన్ నొక్కించి వర్షాలు కురిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీ గ్రామానికి సిసి రోడ్లు వేయించామని, వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు జానెడు రోడ్డు కూడా వేయించ లేదన్నారు. ప్రజలు గమనించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబు ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలదోన క్లస్టర్ ఎల్లారెడ్డి బూతులు మల్లికార్జునరెడ్డి మాజీ సర్పంచ్ హనుమంతు మీడియా కోఆర్డినేటర్ విజయరామరెడ్డి మాజీ ఎంపిటీసీ ఈరన్న తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి చేసింది చంద్రబాబే !

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి

కర్నూలు, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశకు, మరియు అవశేష ఆంధ్రప్రదేశకు ఎనలేని సేవలందించిన నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్మోహన్రెడ్డి ప్రోద్బలంతో సి.ఐ.డి అక్రమ కేసుబనాయించి జైలుకు పంపించింది. వారి అరెస్టునుకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళను జరుగుతున్నాయని, హైదరాబాదలో ఆందోళను చేస్తున్న వారిపై తెలంగాణా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. అసందర్బోచిత వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబునాయుడు విడుదల కోరుతో కర్నూలు నియోజకవర్గంలో టి.జి. భరత్ అద్వర్యంలో నిర్వసించుచున్న నిరసన దీక్షకు వారు సంఘీభావం తెలియజేసిన సందర్బంగా పత్రికల వారితో మాట్లాడుతూ. రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సీని గురించి కొంత మంది పక్కురాష్ట్రాలకు చెందిన నా సహచరులు ఆంధ్రప్రదేశ్లో ఎమర్జెన్సీ అమలులో ఉదా అని ప్రశ్నిస్తున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని పోలీస్ ఆంక్షలు ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు అమలు చేస్తున్నారనీ వారు అడిగారనీ తెలిపారు. హైదరాబాద్ నుండి రాజమండ్రికి చంద్రబాబునాయుడుకి మద్దతుగా కార్లర్యాలీతో వస్తున్న ఐ.టి. ఉ ద్యోగులపై ఆంక్షలు పెట్టడం, ఆంధ్రప్రదేశ్ వారు ఇక్కడ ఆందోళను చేపట్టకూడదని తెలంగాణ మంత్రి కె.టి.ఆర్కు జగన్తో ఉన్న లోపాయికారి ఒప్పందాల కారణంగా ఆంధ్రులను కించపరిచేలా మాట్లాడారనీ, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలోనే కాక యావత్ ప్రపంచంలోనే ఈ రోజు చంద్రబాబునాయుడుకి మద్దతుగా నిరసనలు, ధర్నాలు చేస్తుంటే చంద్రబాబు ద్వారా లబ్ధిపొందిన ఎంతో మంది వారికి మద్దతు తెలుపుతున్నారు. తెలంగాణాలో చంద్రబాబు చేసిన అభివద్దికారణంగా వారికి మద్దతుగా నిలుస్తున్నారని, దీనిని కె.టి.ఆర్. జీర్ణించుకోలేకున్నారనీ, కేవలం ఆంధ్ర సి.యం. జగన్ ఉన్న అక్రమ లావాదేవీలే దీనికి కారణమనీ తెలియజేశారు. ఎడారిలా ఉన్న బంజారాహిల్స్, జుబ్లీహిల్ ప్రాంతాలు ఈ రోజు సింగపూర్ మలేషియాను తలపించేలా ఉన్నాయంటే దానికి కారణం చంద్రబాబు గారనేది నగ్నసత్యమనీ హైటెకిసిటీ నిర్మాణం వంటి వాటిని ఎవరు కాదనలేరనీ, గుర్తుచేస్తున్నా. ఈ రోజు మీ తండ్రి ఈ స్థాయిలో ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబేననే సంగతి గుర్తుంచుకో కె.టి. ఆర్. మరోసారి నోరు జారవద్దని హితవు కోరుతున్నా. రాష్ట్రంలో చంద్రబాబుకి మద్దతుగా కొనసాగుతున్న అందోళనలు రోజు రోజుకు అధికమౌతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్కు మాత్రం కనిపించడంలేదు. సైకో జగన్ చంద్రబాబు



నాయుడుని జైలులో కూర్చోబెట్టారు. కానీ వారి వైకాపా పార్టీ నాయకులు యం.యల్.ఎ.లు, యం.పి.లు మంత్రులు భయాందోలనతో కొట్టుమిట్టాడుతున్నారనీ, మా సైకో ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబును జైలుకు పంపిన కారణంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని ఓడించి, ఖచ్చితంగా చంద్రబాబునాయుడుకి అధికారాన్ని బంగారుపల్లెంలో పెట్టి ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చొబెడుతారని తమ మనో భావాలను తెలుపు చున్నారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచక పరిస్థితులపైన కేంద్రం స్థాయిలో తెలియజేప్పేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులురాష్ట్రపతి ని కలిసి విన్నవించడం జరిగిందని, అలాగే తెలుగుదేశం యం.పి.లు పార్లమెంట్లో కూడా ఈ రాష్ట్ర పరిస్థితులను చర్చకు తీసుకొని రావడం జరిగిందనీ, ఇంత జరుగుతున్నా కేంద్రప్రభుత్వం ఎందుకో మిన్నకుందనీ, ఇప్పటికైనా దేశ ప్రదాని నరేంద్రమోది ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమ పాలన, ఎంతో మందిని ఎన్నో రకాలుగా ఇబ్బంది లకు గురిచేస్తున్నా, అరెస్టులు చేయిస్తున్నా, పోలీస్ వ్యవస్థ పూర్తిగా వన్ సైడుగా వై.యస్.ఆర్.సి.పి.కి అనుకూలంగా వ్యవహరించి నియంత జగన్కు పూర్తిగా తొత్తులుగా వ్యవహరిస్తున్నా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతున్నా ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనీ, ఇప్పటికైనా రాష్ట్రంలోని శాంతిభద్రతలపై నివేదికలు తెప్పించుకొని, రాష్ట్రంలో అరాచకాలను అరికట్టేందుకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, రాష్ట్ర పతిపాలన విధించి ఎన్నికలు జరిపించాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. నంద్యాల నాగేంద్రకుమార్, యస్. అబ్బాస్, నాగరాజుయాదవ్, మంచాలకట్ట భాస్కరరెడ్డి, వినోద్కుమార్ చౌదరి, ఎల్లప్ప, రాజ్యలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి నేడు చీకటి రోజు - ఆప్తా

కర్నూలు, సెప్టెంబర్, 27, మనం న్యూస్ : ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఉద్యమాలు చేస్తున్న తరుణంలో శాసన సభలో మెజారిటీ వున్నందున రాష్ట్రంలో ఉన్న మూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల మనో భావాలకు వ్యతిరేకంగా నేడు శాసన సభలో జిపిఎస్ బిల్లును ఆమోదించింది. పాత పెన్షన్ విధానం వలన 40 సంవత్సరాల తరువాత ప్రభుత్వంపై పెనుభారం పడుతుందనీ, కాంట్రిబ్యూషన్ పెన్షన్లో ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ను కూడా లేకుండా జిపిఎస్ విధానం తేవడం దారుణం. దీనిని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఖండిస్తుంది. రాష్ట్రంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ నిపుణులకు అభిప్రాయాలకు విరుద్ధంగా ఎన్ ఇ పి నీ అమలులోకి తెచ్చారు. స్కూల్ మెర్జింగ్ చేయటం ద్వారా ప్రభుత్వ ప్రాథమిక విద్యా రంగంను నాశనముచేశారు. ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు ఇష్టం లేకుండా ఐఆర్ కంటే తక్కువగా చరిత్రలో లేని విధంగా పి ఆర్ సి ఫిట్మెంట్ ఇచ్చి ఘనత వహించారు. ప్రస్తుతం ఓపిఎస్ కావాలి అనే ఉద్యోగ ఉపాధ్యాయులు పోరాడుతుంటే ప్రభుత్వ విధానం పేరుతో జిపిఎస్ ను అమల్లోకి తెస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వ విధానం పేరుతో ప్రభుత్వం ఏకపక్షంగా విధాన నిర్ణయాలు తీసుకుంటే వ్యవస్థలో వచ్చే వచ్చే మార్పులు చేర్పులు తీవ్ర ప్రభావం చూపుతాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు మొట్టమొదటిసారిగా ఏళ్ల తరబడి పెండింగ్లో పెడుతూ చరిత్ర సష్టిస్తున్నారు.ప్రజా సంక్షేమం పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను చిన్న చూపు చూడటం బాగా లేదు. దేశంలో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జిపిఎస్ విధానం అమలులోకి తెచ్చి ఉద్యోగ మరియు ఉపాధ్యాయుల సంక్షేమంకు గండి కొడుతుంది. నేటికి ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్ లీవ్ బకాయిలు సుమారు రెండు సంవత్సరాల పైగా పెండింగ్లో ఉన్నాయి అలాగే మెడికల్ బిల్లులు ఏపీజి ఎల్ఐ బిల్లులు అనేకం పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం వీటిని చెల్లించడం కొరకు సంఘాలతో జరిగిన సమావేశాల్లో వాయిదాల మీద వాయిదాలు చెపుతూ వస్తుంది. చివరి వాయిదాగా చెప్పిన సెప్టెంబర్ నెల కూడా అయిపోవస్తుంది ఇంతవరకు వీటి చెల్లింపుపై ఎటువంటి చర్యలు తీసుకో లేదు. సిపిఎస్, జిపిఎస్లకు ఆప్షన్ ఇచ్చిన విధంగా ఒపిఎస్ కు కూడా ఆప్షన్ అవకాశం ఇస్తే బాగుంటుంది. ఎవరికీ ఇష్టం వచ్చిన విధానంలో వారు వెళతారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయవలసిందిగా. ఏజిఎస్ గణపతి రావు ఆప్తా రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రకాష్ రావు ఆప్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శివిజ్ఞప్తి చేశారు.

## రోగికి సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలి

- పూనమాల కొండయ్య స్పెషల్ చీఫ్ సెక్రటరీ

కర్నూలు, సెప్టెంబర్, 27, మనం న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రానికి వచ్చిన రోగికి సంతృప్తికరమైన సేవలు అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి పూనం మాలకొండయ్య అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు.బుధవారం సాయంకాలం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా పూనమ్ మాలకొండయ్య అన్ని జిల్లా కలెక్టర్లు వారు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పైలెట్ క్యాంపు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత కలెక్టర్లు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా నిర్దిష్టమైన సూచనలు తెలియజేశారు. అందులో సురక్ష కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరూ సంతప్తికరంగా సేవలు పొంది వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు .రోగులకు కావలసిన సదుపాయాలు, కూర్చోవడానికి, ఉండటానికి గాలి , వెలుతురు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రోగులకు ఇవ్వవలసిన మందులు చేయవలసిన ఆరోగ్య పరీక్షలు ఆలస్యం లేకుండా చేసి వారిని త్వరగా ఇంటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రోగులు ఎక్కువమంది ఉన్నప్పుడు ఏఎన్ఎంలు లేదా మల్టీపర్పస్ హెల్త్ పర్సన్స్ ద్వారా ప్రజలకు వచ్చే రోగాల మీద అవగాహన కల్పించే కార్యక్రమం చెప్పి వీలైతే వీడియో రూపకంగా వారికి చూపించి వారికి అవగాహన వచ్చే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన డాక్టర్లు, స్పెషలిస్టులకు కేంద్రంలో ఉన్న సదుపాయాలు, ఈసీజీ మీటర్లు, టెస్టింగ్ కిట్లు మొదలగు వివరాలు వారికి తెలపాలని కోరారు .డాక్టర్లకు గ్లవ్స్, మాస్కలు అందించాలని వారికి అవసరమైన రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, భోజన, వాహన సదుపాయం అవసరమైన విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించినారు.ఆరోగ్య లోపాలు ఉన్న విద్యార్థులు , ముసలివారులను కేంద్రానికి తీసుకుని రావడానికి వదిలిపెట్టడానికి వాలంటీర్లు, ఏఎన్ఎంల సేవలు తీసుకోవాలని ఆదేశించినారు. మందులు కేంద్రానికి అవసరమైన మేర పంపడం జరిగింద అని తెలిపారు .ఈ కార్యక్రమము దాదాపు 45 రోజులు జరుగుతుంది కావున దీనిపైన ప్రజలకు సరియైన అవగాహన కల్పించి వారి ఆరోగ్య సమస్యలను నివారించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించినారు.ఈ సమావేశానికి డిఎం అండ్ హెచ్ ఓ హాజరయ్యారు.

## హాస్టల్ ఏర్పాటుపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి

- మండల కేంద్రంలో హాస్టల్ ఏర్పాటు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం స్పష్టీకరణ
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి



దేవనకొండ సెప్టెంబర్ 27, మనం న్యూస్ : మండల కేంద్రమైన దేవనకొండలో ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటుపై అధికారులు నోరు ఇవ్వాలి తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. మధు, భాస్కర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాబుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తాసి ల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేవనకొండ మండల కేంద్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువు కునేం దుకు వీలుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గహం బీసీ బాయ్స్ హాస్టల్ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర వసతిగహం ఏర్పాటు విషయంలో ఎందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నోరు తెరవడం లేదన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సదువులు అవసరం లేదా అని వారు ఆరోపించారు. ఎన్నో ఏళ్ల పోరాటం డిఎన్టి హాస్టల్కు సొంత భవనాలు కేటాయించాలని పోరాడితే.. తీరా హాస్టల్ను మూతవేసేలా చేశారన్నారు. పేద విద్యార్థులకు పెద్దపీట వేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరు సరిగా లేదన్నారు. ఇప్పటికైనా దేవనకొండ మండల కేంద్రంలో బాలుర వసతి గహాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. హాస్టల్ వసతి ఏర్పాటు చేసేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సురేంద్ర, ఏఐవైఎఫ్ మండల నాయకులు రవి, రామాంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి మహాధర్నాను జయప్రదం చేయండి



బేతంచెర్ల, సెప్టెంబర్ 27, మనంన్యూస్ : ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ చట్టాన్ని అమలుకోసం అసైన్డ్ మెంట్ భూ సేకరణ చట్టం అమలుకోసం ఈనెల 29న విజయవాడలోని ధర్నాచౌక్ దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈశ్వరయ్య వ్యవసాయ కార్మికులను కోరారు.స్థానిక మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం పట్టణ కార్యదర్శి హైమావతి అధ్యక్షతన సమావేశం జరిగింది.అనంతరం అర్.ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పరిపాలన అధ్వాన్నంగా తయారైందని వ్యవసాయ కార్మికుల హక్కులను దళిత గిరిజనుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి అని వారు విమర్శించారు అనేక సంవత్సరాలుగా దళితులు సామాజికన్యాయం కోసం రోడ్డెక్కుతున్న వారికి న్యాయం జరగటంలేదని ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దళిత గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ను 300 యూనిట్లకు పెంచాలని కోనేరు రంగారావు భూకమిటి సిఫార్సులను అమలు జరపాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడి ప్రవైట్ రంగంలో రిజర్వేషన్లు అమలు జరపాలి వారు డిమాండ్ చేశారు.ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఈరాయిపల్లె అర్జున్ కమిటి సభ్యులు దూదేకుల దస్తగిరిమ్మ సుభద్రమ్మ, ఎం.శేషమ్మ తదితరులు హాజరయ్యారు.

## ఆసియా గేమ్స్ చరిత్రలో తొలిసారి..

### పాక్ చేతిలో ఓడిన భారత స్క్వాష్ టీం!

చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. 22 ఏళ్ల భారత షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డు నమోదు చేసింది. 469.6 స్కోర్తో టాప్లో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన క్రీడల్లో భారత పురుషుల స్కీట్ బృందం కాంస్యం సాధించారు. గుర్జోత్ ఖంగూర, అంగద్ వీర్ సింగ్ బజ్వా, అనంత్ జీత్ సింగ్‌తో కూడిన బృందం కాంస్యం నెగ్గింది. అలాగే 24 ఏళ్ల భారత సెయిలర్ విష్ణు శరవణన్ కూడా పతకంతో మెరిశాడు. పురుషుల డింగీ విభాగంలో తలపడిన అతను కాంస్యంతో ఆకట్టుకున్నాడు. ఇది సెయిలింగ్‌లో భారత్ సాధించిన మూడో పతకం కావడం గమనార్హం. షూటింగ్లో 18 ఏళ్ల ఇషా సింగ్ చెలరేగింది. టీం ఈవెంట్లో కూడా స్వర్ణ పతకంతో మెరిసిన ఆమె.. 25 మీటర్ల మహిళల ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించింది. పురుషుల స్కీట్ ఈవెంట్లో 24 ఏళ్ల షూటర్ అనంత్ జీత్ సింగ్ నారుక సిల్వర్ పతకంతో మెరిశాడు. ఈ ఈవెంట్లో 58/60 పాయింట్లు సాధించిన అతను రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీల కువైట్కు చెందిన 60 ఏళ్ల అబ్దుల్లా అల్ రషీదీ స్వర్ణం సాధించాడు. ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఓపెనింగ్ మ్యాచ్లో చెలరేగింది. సింగపూర్ను ఏకంగా 13-0తో ఓడించింది. భారత అమ్మాయిల్లో 10 మంది గోల్స్ చేయడం గమనార్హం. పురుషుల టెన్నిస్లో భారత నెంబర్ వన్ ప్లేయర్ అయిన సుమిత్ నగాల్కు అదృష్టం కలిసి రాలేదు. పురుషుల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన అతను తడబడ్డాడు. చైనాకు చెందిన ఝూంగ్ జిజెన్ చేతిలో ఓడిన అతను వెనుతిరిగాడు. అలాగే ఆరుసార్లు ఆసియా ఛాంపియన్గా నిలిచిన బాక్సర్ శివ థాపా ఏకంగా 5-0 తేడాతో ఓడి ఇంటిముఖం పట్టాడు. టేబుల్ టెన్నిస్ మిక్స్డ్ డబుల్స్ విభాగంలో సాథియాన్ జ్ఞానశేఖరన్, మనికా బాత్రా జోడీ ముందడుగు వేసింది. థాయ్లాండ్ జోడీపై విజయంతో రౌండ్-16లో అడుగు పెట్టిందీ జంట. ఈ-స్పోర్ట్స్ విభాగంలో భారత బృందం ఐదో స్థానంలో నిలిచింది. పూల్-ఏ లో భాగంగా జరిగిన ఈ మ్యాచులో పాక్ చేతిలో 2-1 తేడాతో భారత్ ఓడింది.



## రీఎంట్రీలో మ్యాక్సీ మాయ.. తేలిపోయిన మిడిలార్డర్..

### ఆసీస్ చేతిలో భారత్ చిత్తు!

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాటింగ్ విభాగం తేలిపోయింది. రాజ్కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో ఏకంగా 66 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. గాయం నుంచి తిరిగొచ్చి తొలి మ్యాచ్ ఆడుతున్న ఆసీస్ ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్.. బ్యాటుతో తేలిపోయినా, బంతితో చెలరేగాడు. ఏకంగా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్పెషలిస్టు ఓపెనర్ లేని టీంలో వాషింగ్టన్ సుందర్తో కలిసి రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే వాషింగ్టన్ పెద్దగా ఆకట్టుకోలేదు. మొత్తం 30 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి మ్యాక్స్వెల్ బౌలింగ్లో అవుటయ్యాడు. రోహిత్ 81 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లీ కూడా చూడచక్కని షాట్లతో రాణించాడు. రోహిత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు తను బౌండరీల కోసం ప్రయత్నించాడు. అయితే మ్యాక్స్వెల్ బౌలింగ్లో స్ట్రెయిట్ షాట్ ఆడబోయిన రోహిత్ అవుటయ్యాడు. మ్యాక్స్వెల్ అందుకున్న షాకింగ్ క్యాచ్‌తో అతను పెవిలియన్ చేరాడు. దీంతో ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విరాట్ కోహ్లీపై పడింది. అప్పటికే భారత్ చేయాల్సిన రన్ రేట్ పెరిగిపోతోంది. దీంతో ఇన్నింగ్స్ వేగం పెంచేందుకు ప్రయత్నించిన కోహ్లీ.. మ్యాక్స్వెల్ బౌలింగ్లో బౌండరీలకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో మ్యాక్సీ వేసిన బంతిని పుల్ చేయబోగా.. ఎడ్జ్ తీసుకున్న బంతిని స్టీవ్ స్మిత్ పట్టేశాడు. దీంతో కోహ్లీ కూడా అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు. శ్రేయాస్ అయ్యర్ (48) ఫర్వాలేదనిపించగా.. కేఎల్ రాహుల్ (26) పెద్దగా ఆకట్టుకోలేదు. సూర్యకుమార్ యాదవ్ (8) కీలకమైన సమయంలో విఫలమయ్యాడు. చివర్లో రవీంద్ర జడేజా (35) పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక చివర్లో ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో భారత బ్యాటర్లు తేలిపోయారు. మ్యాక్స్వెల్ ఏకంగా నాలుగు వికెట్లతో చెలరేగాడు. జోష్ హాజిల్వుడ్ రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్, తన్వీర్ సంఘా తలో వికెట్ తీసుకున్నారు. దీంతో భారత జట్టు 49.4 ఓవర్లలో కేవలం 286 పరుగులే చేయగలిగింది. భారత్‌ను 66 పరుగులతో ఆసీస్ ఓడించింది. అయితే ఇప్పటికే రెండు మ్యాచులు గెలిచిన భారత్ ఈ సిరీసును తమ ఖాతాలో వేసుకుంది.

## ఆ నలుగురూ సూపర్ హిట్.. వారి వల్లే గెలిచాం: కమిన్స్



వరల్డ్ కప్ ముందు వరుసగా ఐదు వన్డేలు ఓడిపోవడం అంటే మాటలు కాదు. ఆ టీం కాన్ఫిడెన్స్ దారుణంగా దెబ్బతిని ఉంటుంది. మెగా టోర్నీకి ముందు ఒక్క విజయం కోసం తహతహలాడుతూ ఉంటుంది. అదే ఆటను కనబరిచింది ఆస్ట్రేలియా. అన్ని విభాగాల్లో భారత్ కన్నా మెరుగ్గా రాణించి మూడు వన్డేల సిరీసులో చివరి మ్యాచ్లో ఘనవిజయం సాధించింది. ఇంతకు ముందు సౌతాఫ్రికాతో జరిగిన ఐదు వన్డేల సిరీసులో కూడా ఆసీస్ ఆకట్టుకోలేదు. కీలకమైన ప్లేయర్లు గాయా లతో జట్టుకు దూరంగా ఉండటంతో ఆ సిరీసులో చివరి మూడు మ్యాచులూ ఓడిపో యింది. ఇక భారత్లో అడుగు పెట్టిన తర్వాత కూడా ఆ టీం ప్లేయర్లు అందరూ పూర్తి ఫిట్‌గా కనిపించలేదు. దీంతో భారత్తో మూడు వన్డేల సిరీసుల తొలి రెండు మ్యాచుల్లో ఓడిపోయింది. ఇలా వరుసగా ఐదు మ్యాచులు ఓడిపోయిన చెత్త రికార్డుతో రాజ్ కోట్లో అడుగు పెట్టిన ఈ టీం.. రోహిత్, విరాట్ తదితరులు చేరిన భారత్ను ఎదుర్కో వాల్సి వచ్చింది. అయినా సరే పట్టువదలని కంగారూలు అన్ని విభాగాల్లో చెలరేగారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగుల్లో ఆకట్టుకున్నారు. దీంతో భారత్‌ను సరిగ్గా వరల్ కప్కు ముందు 66 పరుగుల తేడాతో చిత్తు చేశారు. ఈ విజయంపై మాట్లాడిన ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. 'స్టార్క్, మ్యాక్స్వెల్ మొదటి మ్యాచ్లో హిట్ అయ్యారు. చాలా గ్యాప్ తర్వాత వాళ్లు జట్టులోకి వచ్చారు. మ్యాక్సీ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. స్టార్క్ మంచి రిథమ్లో కనిపించాడు. దీంతో నేను చాలా హ్యాపీ. వరల్ కప్ ఆరంభంలో ట్రావిస్ హెడ్ అందు బాటులో ఉండడు. కాబట్టి మిచెల్ మార్ష్ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది' అని తెలిపాడు. 'ఈ మ్యాచులో మార్ష్, వార్నర్ ఇన్నింగ్స్ ఆరంభించిన తీరు అద్భుతం. వాళ్లను చూస్తే చాలా డేంజరస్ కాంబోలా కనిపించారు. గాయాల విషయానికొస్తే హెడ్, ఆష్టన అగర్ ఇద్దరికీ గాయాలవడం చాలా పెద్ద సమస్య. అగర్ కాఫ్ గాయంతో ఇంటికెళ్లాడు. ఎవరిని ఆడించాలనే విషయంపై కూర్చొని ఆలోచించుకుంటాం' అని చెప్పుకొచ్చాడు.

## ఆసియా గేమ్స్‌లో మెరిసిన తెలంగాణ బిడ్డ ఈషా సింగ్..

### హర్షం వ్యక్తం చేసిన కేసీఆర్

చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్-2023 పోటీల్లో తెలంగాణ బిడ్డ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్ (షూటింగ్)లో ఈషా సింగ్ బృందం స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ బృందం 1,759 పాయింట్లతో భారత్‌కు గోల్ మెడల్ సాధించి, టీమ్ స్పిరిట్ ను చాటిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలుచేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సీఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి, తెలంగాణ ఖ్యాతిని జగద్విఖ్యాతం చేయాలని సీఎం ఆకాంక్షించారు.



మనం సినిమా

manamcinema

## జపాన్ స్నో ఫెస్టివల్‌కు సాయిపల్లవి



అందం, అభినయం, డ్యాన్స్.. ఇలా జోనర్ ఏదైనా ఆ పాత్రలో జీవించేసే టాలెంటెడ్ భామల్లో టాప్లో ఉంటుంది సాయిపల్లవి. సిల్వర్ స్క్రీన్‌పై అచ్చ తెలుగు అమ్మాయిలా మెరిసిపోతూ ఫిదా సినిమాతో ప్రేక్షకులను ఫిదా చేసింది. మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రస్తుతం బిజీగా ఉన్న సాయిపల్లవి బాలీవుడ్లో ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్‌తో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించనుందని మేకర్స్ ఇటివలే ప్రకటించారు. ప్రేమకథతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సునీల్‌పాండే దర్శకత్వం వహించబోతున్నాడు. యశ్రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుడగా.. ఈ సినిమా షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ షూటింగ్ జపాన్‌లో జరుగనున్నట్లు తెలుస్తుంది. జపాన్‌లో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో సపోరో స్నో ఫెస్టివల్ జరుగుతుంది. ఈ ఫెస్టివల్ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు జపాన్‌కు వస్తుంటారు. అయితే ఈ ఫెస్టివల్లోనే ఈ మూవీ షూటింగును జరపడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సాయిపల్లవి ప్రస్తుతం శివ కార్తికేయన్‌తో కలిసి ఎస్కే 21లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది.

## సిద్ శ్రీరామ్ వాయిస్‌కు మ్యూజిక్ లవర్స్ ఫిదా..


### నెట్టింట ఎన్ని రీల్స్ చేశారో తెలుసా..?

ప్రతీ ఏడాది కొత్త కొత్త పాటలు మ్యూజిక్ లవర్స్‌ను పలుకరిస్తుంటాయని తెలిసిందే. పాటలెన్నీ లాంఛ్ అయినా.. వాటిలో ఒకటి, రెండు పాటలు మాత్రమే ఆ ఏడాదంతా మార్మోగిపోతుంటాయి. అలాంటి ట్రెండ్ సెట్ చేసిన పాటల్లో టాప్లో ఉంటుంది నిజమే నే చెబుతున్నా సాంగ్. టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్ ప్రస్తుతం ఊరు పేరు భైరవకోన చిత్రంలో నటిస్తున్నాడని తెలిసిందే. చాలా రోజుల క్రితమే లాంఛ్ చేసిన ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాప్ ట్రెండింగ్లో నిలుస్తోంది. సినిమాకు హైప్ తేవడానికి ఒక్క పాట చాలు. అలా ఈ పాట 50 లక్షలకుపైగా వ్యూస్తో టాప్లో నిలుస్తోంది. అంతే కాదు ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు లక్షల్లో రీల్స్, కవర్ వెర్షన్స్ చేశారంటే క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నిజమే నే చెబుతున్నా జానే జానా.. నిన్నే నే ప్రేమిస్తున్నా.. అంటూ సింగింగ్ సెన్సేషన్ సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాట ఆల్ టైమ్ సూపర్ హిట్ సాంగ్స్ జాబితాలో చేరిపోయింది.




శ్రీమణి రాసిన ఈ పాటను శేఖర్ చంద్ర కంపోజ్ చేశాడు. ఈ చిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. సినిమా విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

## మాస్ మహారాజ ఈగిల్ రిలీజ్ డేట్ ఫిక్స్




కార్తీక్ ఘట్టంనేని దర్శకత్వంలో మాస్ మహారాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈగిల్ 2024 సంక్రాంతికి విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని జనవరి 13, 2024న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ధృవీకరించారు. ఈ సినిమా సంక్రాంతికి రాకపోవచ్చని కొన్ని ఊహాగానాలు వచ్చాయి, కానీ మేకర్స్ ఇప్పుడు క్లారిటీ ఇచ్చారు. విడుదల తేదీని తెలియజేస్తూ సరికొత్త పోస్టర్ను విడుదల చేశారు. పోస్టర్లో రవితేజ నిల్చుని ఉండగా, నిప్పంటించిన ఇల్లు కనిపిస్తుంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. కొన్ని నెలల క్రితం విడుదలైన గ్లింప్స్‌కి ప్రేక్షకుల నుండి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ బిగ్గీలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దావ్జాంద్ సంగీతం అందిస్తున్నారు.

## ఆస్కార్ ఎంట్రీకి 2018 నామినేట్

కొన్ని నెలల కితం మళయాళ సినిమా దగ్గర వచ్చి సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన చిత్రం 2018. మరి నిజ జీవిత సంఘటనల ఆధారంగా దర్శకుడు జూడే ఆంథోని తెరకెక్కించిన ఈ చిత్రం అందరినీ ఎంతగానో కదిలించింది. టాలెంటెడ్ హీరో తోవినో థామస్ హీరోగా మరింత మంది ముఖ్య నటులు నటించిన ఈ చిత్రం మళయాళంలో అయితే అప్పటి వరకు ఉన్న అన్ని సినిమాల రికార్డులు క్రాస్ చేసి బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచి ఇండస్ట్రీ హిట్ అయ్యింది. అంతే కాకుండా తెలుగులో కూడా రిలీజ్ అయ్యి సంచలన విజయాన్ని నమోదు చేసిన ఈ చిత్రం లేటెస్ట్‌గా అరుదైన ఘనత అందుకుంది. మరి ప్రపంచ ప్రఖ్యాత అవార్డు ఆస్కార్స్ 2024 అవార్డ్స్‌కి గాను ఇండియా ఫిల్మ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేసిన మొదటి చిత్రంగా ఇప్పుడు ఇది నిలిచింది. దీనితో ఈ గుడ్ న్యూస్ ఇండియా వైడ్‌గా మారింది.

